# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 20-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 28 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### రూ. 92 వేలకు చేరువలో బంగారం ధర

బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. పసిడి ధర రూ. 92 వేల మార్కుకు చేరుకుంది. అంతర్జాతీయంగా నెలకొన్న డిమాండ్ కారణంగా ఇటీవల రూ. 90 వేల మార్కు దాటింది. మన దేశంలో పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారానికి గిరాకీ పెరిగింది. ఢిల్లీలో పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర ఈరోజు రూ. 700 పెరిగి రూ. 91,950కి చేరుకుందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది.

### పేదల బడ్జెట్ ప్రవేశపెట్టాం..

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని అన్నారు. బడ్జెట్‌లో విద్యార్థుల కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని ఆయన తెలిపారు.ఎకరాకు రైతు భరోసా రూ. 12 వేలు, రైతు కూలీలకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రూ. 12 వేలు, .

## సురక్షితంగా భూమికి చేరుకున్న సునీతా విలియమ్స్..



- 9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భూమికి చేరుకున్న భారత సంతతి వ్యోమగామి
- సురక్షితంగా పుడమికి చేరడంతో భారత్‌లోని ఆమె పూర్వీకుల గ్రామంలో సంబరాలు
- ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె బంధువు ఫాల్గుణి పాండ్య
- త్వరలోనే సునీత భారత్‌కు వస్తారని.. తామంతా కలిసి వెకేషన్ ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడి

మార్చి19,(నిజం చెపుతాం) తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు పుడమిని చేరుకున్నారు. ఆమెతో పాటు మరో ముగ్గురితో భూమికి బయల్దేరిన స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు ఫ్లోరిడా సముద్ర తీరంలో సురక్షితంగా దిగింది. వారి రాకను ప్రపంచమంతా ఊపిరి బిగబట్టి చూసింది. వారు క్షేమంగా భూమిపైకి ల్యాండ్ కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇక సునీత సురక్షితంగా పుడమికి చేరడంతో భారత్‌లోని ఆమె పూర్వీకుల గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె బంధువు ఒకరు మీడియాతో మాట్లాడారు. సునీతా విలియమ్స్ త్వరలోనే భారత్‌కు వస్తారని ఆమె వెల్లడించారు.తొమ్మిది నెలల నిరీక్షణకు తెరదించుతూ అంతరిక్షం నుంచి సునీత క్షేమంగా భూమికి తిరిగిరావడంతో గుజరాత్ రాష్ట్రంలోని ఝూలాసన్‌లో ఆమె బంధువులు, స్థానికులు బాణసంచా కాల్చి నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.

# బడ్జెట్ మొత్తం రూ.3,04,965 కోట్లు



## రాష్ట్ర సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం..

### రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నాం

- శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- సభలో ఉప ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం
- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్
- తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నాం
- ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,మార్చి19,(నిజం చెపుతాం) తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాం



### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మంద కృష్ణతో మంచి సంబంధాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి
- బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని వ్యాఖ్యలు
- మంద కృష్ణతో విభేదాలు లేవు, ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు
- తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎస్సీలకు న్యాయం
- సమన్వయం చేసుకుంటూ శాసనసభలో ఏకాభిప్రాయం సాధించాం

హైదరాబాద్,మార్చి19,(నిజం చెపుతాం) ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో తనకు ఎలాంటి విభేదాలు లేవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ఇద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆయన తనకంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎక్కువగా విశ్వసిస్తున్నారని తెలిపారు.హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం గట్టి వాదనలు వినిపించిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులో బలమైన వాదనలతో అత్యున్నత న్యాయస్థానాన్ని మెప్పించామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని ఆయన విమర్శించారు.తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎస్సీలకు న్యాయం చేయాలని బలంగా సంకల్పించానని, అందరితో సమన్వయం చేసుకుంటూ శాసనసభలో ఏకాభిప్రాయం సాధించామని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకించే సాహసం ఎవరూ చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు.


## మున్నూరు కాపు సింహ గర్జనకు సిద్ధం కండి..



- తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల మున్నూరు కాపు సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల తీర్మానం


హైదరాబాద్( సిటీ) మార్చి 19 (నిజం చెపుతాం)హైదరాబాద్ బర్కత్ పుర లోని మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ముఖ్య సమావేశం బుధవారం ఉదయం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 33 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బాధ్యులు ఒకే మాట మీద ఉండి హైదరాబాద్ నగరంలో మున్నూరు కాపు సింహ గర్జన జరపాలని ఏకవాక్య తీర్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించిన ఏ ఒక్క మున్నూరు కాపు బిడ్డ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపలేదని కొండా దేవయ్య అన్నారు. కులగణన లో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరగడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించి ఇంతవరకు బాధ్యులను గాని, ఒక్క రూపాయి నిధులు గాని కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్నూరు కాపుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరుపై రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపులు అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నారన్నారు. కానీ మున్నూరు కాపు సామాజిక నాయకులు మాత్రం తమ రాజకీయ ప్రయోజనాలకు మున్నూరు కాపులను వాడుకుంటున్నారన్నారు. పేదరికంలో ఉన్న మున్నూరు కాపులను ఆదుకునేందుకు సామాజిక వర్గంలోని అందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు సామాజిక వర్గ అభివృద్ధి కోసం ముందుకు రావాలని కొండా దేవయ్య కోరారు. ఇటీవల జరిగిన కులగణనలో మున్నూరు కాపు జరిగిన అన్యాయం పట్ల రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు చైతన్యవంతమై ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఈ దశలో తమ శక్తి ఏంటో నిరూపించాలంటే రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుండి మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయి అందరూ సమైక్యంగా ముందుకు కదిలి హైదరాబాదు నగర నడిబొడ్డున 10 లక్షల మందితో మున్నూరు కాపు సింహగర్జన నిర్వహించాలని అందరం చేయి చేయి కలిపి ముందుకు కదులుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులందరూ గ్రామస్థాయి నుండి మున్నూరు కాపులను చైతన్యపరిచి మరింత ముందుకు నడిచేందుకు సమాయత్తం చేయాలని ఈ సందర్భంగా కొండా దేవయ్య పటేల్ నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఆర్ వీ మహేందర్ కుమార్ ప్రధాన కార్యదర్శి జే వి ఆర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, సమన్వయ కమిటీ సభ్యులు చందు జనార్ధన్, కొత్త లక్ష్మణ్ పటేల్ తదితర 33 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు మున్నూరు కాపు సంఘ బాధ్యులు పాల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య ఈ రోజు కార్యక్రమములో పాల్గొన్న అధ్యక్షులు అందరకి కృతజ్ఞతలు తెలియజేశారు

## రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట



- జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన కేసులో రేవంత్ రెడ్డిపై కేసు కొట్టివేత
- తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపిన రేవంత్ రెడ్డి న్యాయవాది ముఖ్యమంత్రిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని కేటీఆర్ పై సైఫాబాద్ పీఎస్‌లో కేసు నమోదు
- ఈ కేసును కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్,మార్చి19,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన ఘటనకు సంబంధించి 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో రేవంత్ రెడ్డిపై కేసు నమోదయింది. నార్సింగి పోలీసులు అప్పుడు ఆయనను రిమాండుకు తరలించారు.ఈ క్రమంలో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనల సందర్భంగా జన్వాడ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది పేర్కొన్నారు. తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు రేవంత్ రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేసింది.



## నాగార్జున డ్యామ్ సమీపంలో అగ్నిప్రమాదం..

నాగార్జున సాగర్ ప్రధాన డ్యామ్ సమీపంలో అగ్ని ప్రమాదం సంభవించింది. నల్గొండ జిల్లాలోని సాగర్ ప్రధాన డ్యామ్‌ను ఆనుకొని ఉన్న ఎర్త్ డ్యామ్ దిగువ భాగంలో ఎండు గడ్డికి మంటలు అంటుకున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎండలు తీవ్రంగా ఉండటంతో డ్యామ్ పరిసరాల్లోని గడ్డి ఎండిపోయింది. దీని కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి.

# రాష్ట్రానికి కొత్తగా 2 వేల కోట్ల అప్పుకు అనుమతి

**- మరో 5,600 కోట్ల రుణానికీ త్వరలో అనుమతి..**
**- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్..**



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): రాష్ట్ర ప్రభుత్వానికి కొత్తగా మరో రూ. 2,000 కోట్ల అప్పులకు కేంద్రం మంగళవారం అనుమతి ఇచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సోమవారం వరకు రూ.71,000 కోట్ల అప్పులకు కేంద్రం అనుమతివ్వగా రాష్ట్రం వాటిని వినియోగించింది. అదనంగా మరో రూ.8,000 కోట్ల అప్పు కావాలని కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. దీనిపై ఇంకా కేంద్రం పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకోలేదని అయితే తాత్కాలికంగా రూ.2 వేల కోట్ల అప్పులకు అనుమతి ఇచ్చిందంటూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. మరో రూ.5,600 కోట్ల అప్పులకు కూడా త్వరలో అనుమతి వస్తుందన్నారు. విద్యుత్ సంస్కరణలకు సంబంధించిన ప్రోత్సాహకాలు ఇంకా రూ.1,600 కోట్లు రావాలని, వాటి కోసం కేంద్రాన్ని కోరినట్టు మంత్రి చెప్పారు.

# బాపట్లలో పలు వార్డులు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్




బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు.జి.బి.సి రోడ్డు భీమా వారి పాలెం వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ప్రతిరోజు వార్డుల నందు నిర్వహిస్తున్న పారిశుద్ధ్యం గురించి కార్మికులనే నేరుగ అడిగి వివరాలు తెలుసుకున్నారు.పారిశుద్ధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లతో చర్చించారు. దోమల బెడద విపరీతంగా ఉన్నందున వార్డుల నందు డ్రైనేజీల పూడికతీత పనులను వేగవంతం చేయాలన్నారు. డ్రైనేజీ పూడికతీత పనులకు ప్రత్యేకంగా నియమించిన సిబ్బందికి ద్వారా పట్టణంలో అన్ని వార్డుల నందు ఈ పనులు చేయించాలన్నారు. దైతావారి వీధి, పిల్లలమర్రి వారి వీధి నందు డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. రాజీవ్ గాంధీ కాలనీ నందు వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సలయమును పరిశీలించారు.వీధి కుక్కల స్టెరిలైజేషన్ కు సంబంధించి స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారికి కొన్ని సూచనలు చేసారు.వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ శ్రీ.కృష్ణా రెడ్డి గారు,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ.డి.శ్రీనివాసరావు , పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు

# ఏపి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 22 నుంచి అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరణ




నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): ఆంధ్రప్రదేశ్ లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (ఏపీ కేజీబీవీ) ప్రవేశాలకు మార్చి 22 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్టు సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్టు చెప్పారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు.అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బీపీఎల్ పరిధిలోని బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దరఖాస్తులు %ష్ట్రజూం://ఖజూఎస్త్రఎజ. ఖజూఎటం౦.ఱఅ% ద్వారా పొందవచ్చని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ వస్తుందన్నారు. పూర్తి వివరాలు సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చన్నారు. సందేహాలకు 70751-59996, 70750-39990 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# పునర్విభజన రహస్యం?

ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నట్టు నియోజక వర్గాల తగ్గింపు అనేది ఊహాజనితమైన ప్రశ్న కాదు. పినరయి విజయన్ దీనిపై స్పష్టమైన ప్రకటనే చేశారు. గతంలో చాలా సార్లు చెప్పుకున్నట్టు జాతీయ విధానంలో భాగంగా జనాభా తగ్గింపు కృషిలో జయప్రదమైన దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గించడం కన్నా పొరబాటుండదు. అదే సమయంలో బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు జనాభా విపరీతంగా పెరుగుతున్నా అదుపు చేయనందుకు సత్కరించినట్టు సీట్లు పెంచడమూ తప్పే అవుతుంది. చంద్రబాబు, స్టాలిన్ కూడా ఏ అధ్యయనం లేకుండా చెబుతున్నట్టు జనాభా పెంచేయమని పిలుపివ్వడమూ కాదు. కేంద్ర విధానం రాజ్యాంగబద్ధంగా శాస్త్రీయంగా వుండాలని పినరయి తన ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రతి రాష్ట్రానికీ ఇప్పుడున్న సీట్ల శాతం తగ్గకూడదు. జనాభా తగ్గించినందుకు సీట్ల తగ్గింపు శిక్ష కాకూడదు. 1952, 1963, 1973లో అంటే ప్రతి దశాబ్దికి ఒకసారి జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అయితే 1976లో 42వ రాజ్యాంగ సవరణతో దాన్ని నిలిపేసి 2001 తర్వాత మళ్లీ చేపట్టాలని నిర్ణయించారు. ఈలోగా జనాభా నియంత్రణను ప్రోత్సహించి

# భూముల క్రమబద్ధీకరణ...




కాకినాడ, మార్చి 19 (నిజం ప్రతినిధి): భూముల క్రమబద్ధీకరణకు ఈ నెల 22 లోగా దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు ఈనెల 22 లోగా సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో వివరించారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్దేశించిన ధృవీకరణ పత్రాలతో సంబంధిత తాసిల్దార్ కార్యాలయాల్లో ఈ నెల 22 లోపల దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు.150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుంది. అందుకు సిద్ధంగా లేకపోతే ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుంటుందని ఆయన తెలిపారు.లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపు దారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ. 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని ఆయన వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటామని, జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు.

# దోపిడీ జరగకుండా పోలీసులు అడ్డుకట్ట..

**- రెండు పిస్టళ్లు, 17 బుల్లెట్లు స్వాధీనం...**





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 19:- ఒకేసారి జీవితంలో ఏదో ఒక దొంగతనం చేసి స్థిరపడిపోవాలనే దురాలోచనకు కాకినాడ పోలీసులు అడ్డుకట్ట వేశారు. బ్యాంక్ లేదా ఏటీఎంలను దోచేద్దాం అనుకున్న ఒక పాత నేరస్తుడిని కాకినాడ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి విషయాలను బుధవారం కాకినాడ జిల్లా పోలీసు అధికారి జి బిందు మాధవ్ సర్పవరం పోలీస్ స్టేషన్లో కేసుకు సంబంధించి విషయాలను విలేకరులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశాఖపట్నంకు చెందిన చిటికెల నాగేశ్వరరావు గతంలో చైతన్య గోదావరి బ్యాంక్లో ఉద్యోగం చేసేవాడని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేసేటప్పుడు ఆన్లైన్ బెట్టింగ్ ఇతర వ్యసనాలకు అలవాటుపడి సుమారు 900 గ్రాముల బంగారాన్ని వాడుకుని అధికార దుర్వినియోగం చేశాడని చెప్పారు. దాంతో అతని బ్యాంక్ అధికారులు సస్పెండ్ చేశారని చెప్పారు. ఈ క్రమంలో అతనికి ఉన్న చెడు వ్యసనాలు కారణంగా అతను గతంలో పనిచేసిన ఏలేశ్వరంలోని చైతన్య గోదావరి బ్యాంక్ ఎటిఎం నుండి దొంగతనంగా పాస్ కోడ్ ఉపయోగించి రెండు లక్షల 30వేల రూపాయలు దొంగతనంతో పాటు ఒక సారి మెడలో గొలుసు దొంగలించడం, నాలుగు సార్లు రాత్రి నేరాలు చేయడం, ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు ఎస్పీ చెప్పారు. చిటికెల నాగేశ్వరరావుపై ఐదు ప్రాంతాల పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనట్లు చెప్పారు. ఒకేసారి జీవితంలో స్థిర పడిపోదామనే ఉద్దేశంతో యూట్యూబ్ ద్వారా తెలుసుకొని బీహార్లోని ముంగర్ ఏరియాకి వెళ్లి రెండు పిస్టళ్ళు (తుపాకులు), 17 బుల్లెట్లను కొనుగోలు చేశారన్నారు. ఈ క్రమంలో దోపిడీ చేసేందుకు ప్రయత్నం చేస్తూ విశాఖపట్నం సిటీ, రూరల్ ప్రాంతాలతో పాటు నర్సీపట్నం, ఆంధ్ర- తమిళనాడు బోర్డర్ల వద్ద రెక్కీలు నిర్వహించాడని చెప్పారు. ఈ క్రమంలో తమకు వచ్చిన సమాచారం మేరకు కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిని అరెస్టు చేసి నేరస్తుడి నుండి బీహార్లో కొనుగోలు చేసిన రెండు పిస్టళ్ళను,17 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ ఎస్టిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్యకృష్ణ, ఎస్సైలు మురళీమోహన్, రవీంద్రనాథ్ బాబు సిబ్బంది పాల్గొన్నారు..

# ఎస్సీ వర్గీకరణ నిరసిస్తూ దేశవ్యాప్త ఉద్యమం..

**- అడ్డుకోని మాల ప్రజా ప్రతినిధులు చచ్చినట్టే..**
**- రాక్స్ జాతీయ అధ్యక్షుడు రత్నాకర్...**







కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 19:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు (రాక్స్) ఆర్ఎస్ రత్నాకర్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడకుండా మౌనంగా ఉండి పదవులను అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులు చనిపోయినట్టని కొవ్వొత్తి వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం కాకినాడ అంబేద్కర్ భవన్లో ఆర్ఎస్ రత్నాకర్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ చేస్తున్నామంటూ చంద్రబాబు తప్పు చేస్తున్నారని ఇది దేశవ్యాప్తంగా ఎస్సీలను అనగదొక్కేందుకు కుట్రని ఇది చంద్రబాబు తెలుసుకోవాలన్నారు. ఎటువంటి సంఖ్యా కొలమానం లేకుండా ఎస్సీ సామాజిక వర్గాలను విభజించడం తగదన్నారు. ఎస్సీ కులాల మధ్య వివాదాలు రేపేందుకు కేంద్ర స్థాయిలో జరుగుతున్న కుట్రని దీన్ని తెలుగు రాష్ట్రాల సీఎంలైన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రహించాలని సూచించారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఇద్దరు సీఎంలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర ఉత్తర, దక్షిణ భారతదేశంలో ఉన్న ఎస్సీలు దీనిపై పోరాడాలని ఈ ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని రత్నాకర్ కోరారు. ఈ సమావేశంలో మాలమహానాడు కార్యకర్తలు, రాక్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# స్పందించిన జడ్జి మతి స్థిమితం లేని యువతికి వైద్యం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 19:సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగరంలో మతిస్థిమితం లేక శరీరంపై సగం దుస్తులు కప్పుకుని తిరుగుతున్న యువతికి మానవీయ కోణంలో ఒక జడ్జి స్పందించగా ఆమె ఆదేశాలతో వైద్యం అందుతోంది. పైగా ఆ మతిస్థిమితం లేని యువతికి జడ్జి సహకారంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించడమే కాక మామూలు స్థితికి వచ్చే పరిస్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, మూడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి పి కమలాదేవి బుధవారం కోర్టు ప్రాంగణంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తాను బయటకు వస్తుండగా మతిస్థిమితం లేక ఒంటిపై సగం దుస్తులు కప్పుకొని అక్కడక్కడ తిరుగుతున్న యువతిని చూచానని దీంతో ఆమె ఆచూకీ గమనించాలని తమ సిబ్బందితో పాటు పోలీసులకు తెలియజేశానన్నారు. ఆమె సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగర ప్రాంతాల్లో ఈ విధంగా తిరుగుతుందని పోలీసులు బదులివ్వడంతో తాను ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. ఈ విషయంపై ఆమెకు మానసిక వైద్యం అందివ్వాలని వైద్యులు దిశ వన్ స్టాప్ సిబ్బంది తెలియడంతో తాను ప్రత్యేకంగా రిసెప్షన్ అనే ఆర్డర్ నిచ్చానని దీంతో ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఆమె వివరాలు కొద్దిగా తెలుసుకున్నామని కమలాదేవి చెప్పారు. ఆ యువతి కాకినాడ నగరానికి చెందినట్లుగాను వైద్య విద్య చదివినట్లుగా విచారణలో తేలిందన్నారు. త్వరలోనే ఆ యువతిని పూర్తి వివరాల సేకరించిన పిమ్మట వారి ఇంటికి పంపిస్తామని చెప్పారు. ఈ విధంగా మతిస్థిమితం లేక ఎంతోమంది యువతులు దుస్తులు లేకుండా తిరిగేవారు ఉన్నారని వారి పట్ల ఎంతో దయగా వ్యవహరించాలని వీరి కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఉపయోగించుకుని అండగా నిలవాలని కమలాదేవి హితవు పలికారు.

## నారాయణపురంలో తీవ్ర నీటి కొరత





**- అంతరించిపోతున్న భూగర్భ జలాలు**
**- చేతికొచ్చిన వరి చేనులు పశుగ్రాసం పాలు**

సంస్థాన్ నారాయణపురం,మార్చి19,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో నానాటికి అడుగంటి పోతున్న భూగర్భ జలాలు.ఈ నేపథ్యంలో నారాయణపురం గ్రామ శివారు సర్వేలు రోడ్డుకు గవ్వల నరసింహ్మా వరి పొలంలో సాగునీరు లేక చేతికొచ్చిన పంట పశు గ్రాసం పాలు అవడం జరిగింది.ఈ యొక్క వరిచెను మరొక 20 రోజులు అయితే చేతికొచ్చేదని రైతు చెప్పుకొచ్చారు.ఈ యొక్క వరి చేనుకు పెట్టుబడి 50,000 యాభై వేల రూపాయలు కాగా పెట్టుబడి మొత్తం మీద పడి పోయిందని రైతు నరసింహ్మా వాపోయారు.గతంలో లేని విధంగా భూగర్భ జలాలు అంతరించిపోయాయని రైతు చెప్పుకొచ్చారు.ప్రభుత్వం తమని ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

# పిఠాపురంలో చేయూత నిత్యాన్నదానం ప్రారంభం...

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 19 :ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ ఆశీస్సులతో ఉ ప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో పిఠాపురం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్య అన్నదానం కార్యక్రమం మొదలు పెట్టడం చాలా సంతోషం అని కౌడా చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ తుమ్మల రామస్వామి అన్నారు.బుధవారం పిఠాపురం పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు, రోగి సహాయకులకు నిత్య అన్నదానం కార్యక్రమాన్నీ ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ శ్రీ పేరబత్తుల రాజశేఖర్ తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తుమ్మల రామ స్వామి మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని ఎంతో మందికి అన్నం పెట్టిన ఆంధ్ర అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాన్నీ పిఠాపురంలో మొదలుపెట్టి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన చేయూత సంస్థ ఫౌండర్ మొండి రవికుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎం ఎల్ సి పేరబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ఎం ఎల్ సి గా నా తొలి కార్యక్రమం ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందం ఉంది అని, చేయూత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అన్ని ఎంతో మందికి సహాయం అందిస్తున్నాయి అని సంస్థ కి ఏ విధమైన





సహాయ, సహకారాలు కావాల్సిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ంటా అని తెలిపారు, ఆసుపత్రి సూపరిండెంట్ పి.సుజాత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని మా ఆసుపత్రిలో ఏర్పాటు చేసి ఎంతోమందికి సహాయం చేస్తున్నారని తెలియచేసారు సహకరించిన జిల్లా వైద్య అధికారిణికి, జిల్లా కలెక్టర్ కీ ధన్యవాదములు తెలియచేశారు, వారితో పాటు డాక్టర్ల బృందం,ఆసుపత్రి కమిటీ మెంబర్లు బొజ్జా కుమార్, వేనుం సురేష్ , పిఠాపురం పట్టణ జనసేన, టీడిపి నాయకులు అభిమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,చేయూత స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ అలీమ్ ,సభ్యులు చింతా పవన్ కళ్యాణ్ , ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, నాయకులకు పుర ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు పిఠాపురం చేయుత టీం సభ్యులు నీలం దయా సాగర్, సుంకర అనిల్ , కట్టా నాగేశ్వర రావు ,సియాదుల శ్రీమాన్ నారాయణ , కాకి రాంబాబు ధన్యవాదములు తెలియచేశారు.ఈ చేయూత నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇచ్చే దాతలు 8639727476 కీ సంప్రదించవచ్చు అని తెలియచేశారు.

## ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం



గట్టుప్పల్,మార్చి19,(నిజం చెపుతాం)మాదిగ జాతి ముద్దుబిడ్డ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నిరంతర అకౌంటితో దీక్ష పోరాటపటిమా మొక్కవోని ధైర్యం ఆత్మవిశ్వాసంతో సాధించిన మాదిగ రిజర్వేషన్ సందర్భంగా గట్టుప్పల మండల కేంద్రంలో డిఎల్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దాసరి లవలేష్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పెద్దవాగు పై ఉన్న బ్రిడ్జిని విస్తరింప చేయాలి

**- ఎంఏ ఇక్బాల్ సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి**

ఆలేరు మార్చి 19 (నిజం చెపుతాం)సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పెద్ద వాగు పై ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని గతంలో అనేకసార్లు ఈ బ్రిడ్జి పై ప్రమాదాలు జరిగి అనేక మంది వికలాంగులుగా మారారని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అయినప్పటికీ మన పాలకులు ఆలేరు పెద్దవాగు పై బ్రిడ్జిని నిర్మించడంలో నిర్లక్ష్యం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఆలేరు పట్టణానికి శివారు న ఇరుకు బ్రిడ్జి వల్ల పట్టణ వ్యాపార సముదాయాలు పెరగడం కోసం ఈ బ్రిడ్జి ఆటంకంగా ఉందని ఆలేరు పట్టణానికి పెద్ద వాగు ముగింపు ప్రాంతంగా నిలిచిపోయిందని వివిధ గ్రామాల నుండి ఆలేరు పట్టణానికి వ్యాపార నిమిత్తం వచ్చే ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి దాటడం కోసం అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.బ్రిడ్జికి అవతల ప్రభుత్వ ఆసుపత్రి,ఎంపీడీవో కార్యాలయం,వ్యవసాయ






మార్కెట్ కార్యాలయాలకు వెళ్లేవారు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉందని అన్నారు.వృద్ధులు వికలాంగులు ఈ బ్రిడ్జి దాటాలంటే ప్రాణగండంగా ఈ బ్రిడ్జి తయారైందని ఆయన అన్నారు.సిపిఎం పోరుబాట సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల సందర్భంగా ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఇక్కడ ప్రజలకు హామీ ఇచ్చారని వెంటనే ఐలయ్య ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద వాగు పై బ్రిడ్జి వెడల్పు చేయడం కోసం నిధులు వెచ్చించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్,బొప్పిడి యాదగిరి,కాసుల నరేష్,చెక్క పరశురాములు,మోరిగాడి లక్ష్మణ్,ఎండి.మతిన్,యాసారపు ప్రసాద్,ఎండి.ఖలీల్,మాదాను నవీన్, కటకం సుదర్శన్,ఎండి.అమీర్,బర్ల సిద్ధులు,ఘనగాని రాజు,గాడిపెల్లి ప్రశాంత్,మోరిగాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ని సత్కరించిన దైద రవీందర్



నకిరేకల్ మార్చి 19 ( నిజం చెపుతాం ) బుధవారం ఇటీవల ఎమ్మెల్యేల కోటాల ఎమ్మెల్సీగా ఎన్నికైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీని పూలమాలవేసి,శాలువాతో ఘనంగా సత్కరించి వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ముత్తయ్య, కృష్ణ,ఎండి యూసుఫ్,చనగోని నాగరాజు, హరీష్,వంటెపాక నక్షత్, పందిరి సతీష్, చెనగోని రాజశేఖర్, వెంకన్న, రవి, గణేష్, అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు

## బిసి రిజర్వేషన్లను పెంచుతూ చట్టం చేసిన సీఎంకు ధన్యవాదములు

**- బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్**



సంస్థాన్ నారాయణపురం,పుట్టపాక,మార్చి19,(నిజం చెపుతాం):బీసీ లో విద్య ఉద్యోగాల్లో,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్,హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయమని పేర్కొన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి అదే సమయంలో ఈ బిల్లుకు బేసరత్తుగా మద్దతు తెలిపిన బిఆర్ఎన్,బిజెపి,ఎంఐఎం,సిపిఐ,పార్టీల నేతలకు,సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని ఆయన అన్నారు.

## ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెల్లికంటి సత్యం యాదవ్ ని కలిసిన మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్



మునుగోడు మార్చి 19 (నిజం న్యూస్): ఎమ్మెల్యే కోటా కింద నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం యాదవ్ ని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి సన్మానించి అభినందించిన మునుగోడు తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మిర్యాల మధుకర్,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మిర్యాల వెంకటేశం, రావిరాల కుమారస్వామి పాల్గొన్నారు...

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం





**- అందజేసిన ఉప్పల లింగస్వామి**

సంస్థాన్ నారాయణపురం,మార్చి19,(నిజం చెపుతాం):నారాయణపురం గ్రామానికి చెందిన సింగపంగ నరసింహ్మా అనారోగ్య%శీ% కారణంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ మృతుడి కుటుంబానికి 5,000 ఐదు వేల రూపాయలు నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య,రత్తుపల్లి యాదయ్య,మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో చిలుకూరు శ్రీనివాస్ నేత,చిలువేరు పాలా అంజయ్య,పెద్దగోని కృష్ణయ్య గౌడ్,దూసరి వెంకటేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు,చింతల సత్యనారాయణ,బద్దుల యాదగిరి యాదవ్,సుక్క రాములు,తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...





డిండి గుండ్లపల్లి మార్చి19: (నిజం చెపుతాం). డిండి మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో %బాజ% ఉప కులాల వర్గీకరణ, బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపి, నిన్న అసెంబ్లీ లో బిల్లు పాస్ చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు తెలంగాణ లిముఖ్యమంత్రి గౌ,, మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలుతెలియచేయడం.ఈ కార్యక్రమమునకు ఉద్దేశించి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో బీసీ బిల్లు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందినందున. దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ గారిబిఎఆదేశాలనుసారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు హర్షము వ్యక్తము చేశారు ఇట్టి కార్యక్రమానికి డిండి మండల కాంగ్రెస్ నాయకులు గడ్డ మీది సాయి, మత్స్య శాఖ అధ్యక్షులు కషన్న , పోల వెంకటేష్, ఎదుర్ల విజయ్ కుమార్, షేఖ్ ఉమర్, మహమ్మద్ ఖయ్యూమ్ పొలం లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పట్టణ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు %చీాఖ×% నాయకులు,కార్యకర్తలు పాల్గొనడము జరిగింది.

## అసెంబ్లీలో బీసీ బిల్లుని ప్రవేశపెట్టడం పట్ల స్వాగతిస్తున్నాం



**- బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ఊరు బండి శ్రీనివాస్ యాదవ్**

మాదులపల్లి మండలం మార్చి 19 (నిజం చెప్తా) మాడులపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ బిల్లు 42% రిజర్వేషన్ చేయడం పట్ల వర్షం వ్యక్తం చేస్తున్న బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ఊరు బండి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అన్ని రంగాలలో బీసీలకు ఇస్తున్నటువంటి రిజర్వేషన్లు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు జెడ్పిటిసి ఎన్నికలలో అవకాశం కల్పిస్తున్నటువంటి ప్రభుత్వానికి రాజకీయ రంగాలలో రిజర్వేషన్ ఇస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు వర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గడ్డమీద సైదులు యాదవ్ చిట్లంకి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కందిమల్ల సుదీప్ రెడ్డి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ



మాడుగుల పల్లి మండలం మార్చి 19 (నిజం చెప్తాం)మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కందిమల్ల సుదీప్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నోళ్లు పెన్సిల్ స్కేల్ నోట్ బుక్స్ స్కూల్ విద్యార్థులందరికీ పదవ తరగతి ఎగ్జామ్స్ ఉన్నందున పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు యాదవ్ తీగల సతీష్ శ్రీరామదాసు శేష గాని సైదులు కరుణాకర్ అంబేద్కర్ నాగ చారి హరీష్ రెడ్డి జి నాగ చారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నీటి దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు మార్చి 19 (నిజం న్యూస్): మునుగోడు మండలం రామకృష్ణాపురంలో వేసవి కంటే ముందే నీటి దాహార్తి ఏర్పడిందని విషయాన్నీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లిన వెంటనే స్పందించారు.. రామకృష్ణ పురం గ్రామానికి బోర్ బండిని పంపించి బోర్ వేయించారు.. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో వేసిన బోరు విజయవంతం కావడంతో నీటి సమస్య పరిష్కారం అయ్యింది.. ఆ గ్రామస్తుల నీటి దాహార్తి తీరింది.. ఎమ్మెల్యే కృషితో నీటి సమస్య పరిష్కారం కావడంతో ఆ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

## టంగుటూరు గ్రామ ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం



ఆలేరు మార్చి 19 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని టంగుటూరు గ్రామ ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం సుంకరి భారతమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ స్థాయిలో ఉన్న ఆడపడుచులు హాజరయ్యారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చూసుకుంటూ ఆనందంగా గడిపారు. ఊరు ఆడపడుచులను కలుసుకునే విధంగా చేసిన భారతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఆడపడుచుల తోని కమ్యూనికేషన్ పెంచుకోవాలని,రిలేషన్ పెంచుకోవాలనే ఉద్దేశంతో ఎవరు మొదలు పెట్టని కార్యక్రమాన్ని గ్రామ ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం పెడితే బాగుంటుందనే ఉద్దేశంతో నిర్వహించామని తెలిపారు. కానీ ఇంత స్పందన వస్తుందని ఊహించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జాలపు వనజ,తొలిపునిరి రామచంద్రం,వాసుదేవరాజు,రఘుపతి,అవుల శోభారాణి,బి.వరలక్ష్మి,జాలపు వనజా,సువర్ణ,వరలక్ష్మి,రాములమ్మ,రేణుక,ఎస్టర్ రాణి,రామ ఋషి,జాలపు రామిరెడ్డి,డాక్టర్ రాములు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్త్య రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుకు ఆర్థిక సహాయం...



డిండి (గుండ్ల పల్లి) మార్చి 19 నిజం చెపుతాండిండి మండల కేంద్రంలో గల హజ్రత్ ఖాజా సయ్యద్ అమీరొద్దిన్ చిష్టి మీర్జాయి ఖలందరి హజ్రత్ ఖాజా సయ్యద్ యూసుఫోద్దిన్ ఛిష్టి మీర్జాయ్ ఖలందరి. దర్గా 76వ ఉర్స్ ఘందోత్సవము తేదీ 20-03-20250 గురువారము మరియు ఇఫ్తార్ విందు కార్య క్రమానికి. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వర్త్య రమేష్ నాయక్ గారి ఆధ్వర్యంలో.దర్గకమిటి సభ్యులకు 20,000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్ మొహమ్మద్, ఎం డి,రషీద్, గుర్రం సురేష్ ఎం డి, జహంగీర్, ఎం, డి, బాసీద్, కరీం, ఆవేజ్, మరియు దర్గా కమిటీ సభ్యులు చాంద్ పాషా, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలు ద్వారానే మల్లు స్వరాజ్యంకి ఘనమైన నివాళి

**- ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 19(నిజం చెపుతాం)ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే మల్లు స్వరాజ్యం గారికి ఘనమైన నివాళి అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి అన్నారు. బుధవారం రోజున తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం గారి మూడవ వర్ధంతిని భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్వరాజ్యం గారి చిత్రా పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి మాట్లాడుతూ...తెలంగాణ నైజాం పాలన అంతం కోసం,భూమి,భుక్తి, విముక్తి కోసం ఆనాడు సాయుధ పోరాట కదన రంగంలో దూకిన వీరనారి మల్లు స్వరాజ్యం వారి స్ఫూర్తితో...మహిళలందరూ ముందుకు సాగాలని అన్నారు.మల్లు స్వరాజ్యం గారు వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిందని అన్నారు,నైజం నిరంకుశ విధానాలను గెరిల్లా యుద్ధ వ్యూహంతో పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం అన్నారు.మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు సునీత, మంజుల,కర్ణ,లక్ష్మి, శోభ,పావని,పద్మ,పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## 30ఏండ్ల కళ ఎస్సీ వర్గీకరణ సాకారమైన వేళ..

**- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం**




మునుగోడు మార్చి 19 (నిజం న్యూస్):మాదిగల ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ సమావేశంలో చట్టబద్ధత కల్పిస్తూ ఏకపక్షంగా వర్గీకరణను ఆమోదిస్తూ మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి తో సహా పాలకవర్గం ఏకాభిప్రాయంతో సంతకాలు చేసి వర్గీకరణకు మద్దతుగా ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి మునుగోడు మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల కళ నెరవేరిందని,ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ నినాదాలు చేసి బాణసంచా పేల్చి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పందుల మల్లేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ గోపాల్,పందుల పర్వతాలు,పగడాల నాగయ్య,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పందుల అశోక్,పందుల నరసింహ,పందుల భాస్కర్,జీడిమెట్ల రవీందర్,పందుల సంపత్,గోస్కొండ చిరంజీవి,జీడిమడ్ల సునీల్ సులేమాన్,దుబ్బ ప్రభాకర్, పందుల రాజేష్,మేడి సైదులు,జీడిమడ్ల సురేందర్,బోయపర్తి యాదయ్య,పందుల ఉదయ్,దుబ్బ అనిల్,పందుల లింగస్వామి,దుబ్బ ప్రమోద్,కురుమతి ముత్తయ్య,పందుల నరేష్, గోస్కొండ రవి, తదితరులు పాల్గొన్నారు...

## సూర్యాపేటలో జరిగే నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేద్దాం

**- వాకుండోత్ రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు**



సంస్థాన్ నారాయణపురం,మార్చి19,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అంకితమైన నాయకుడు,ప్రజల గుండెల్లో స్థానమున్న యువ నేత,భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్),నేడు 20/03/2025 న సూర్యాపేటలో జరిగే నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా,ఆయన చౌటుప్పల్ నుండి ప్రయాణిస్తుండగా,చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో జనహృదయనేత,ప్రజా సేవలో నిత్యం మమేకమయ్యే నిరాడంబరమైన నాయకుడు మాజీ ఎమ్మెల్యే ప్రజా నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికే కార్యక్రమం ఉన్నది. భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు,కార్యకర్తలు,నాయకులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై,మన నాయకులకు అఖండ మద్దతును తెలియజేయాలని కోరుకుంటూ,భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలను ఆహ్వానిస్తున్నాం రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు.

## గంజాయి సేవించిన, క్రయ విక్రయాలు జరిపిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు...

**- గతంలో గంజాయి కేసులలో నింధితులుగా ఉన్న వారు వారి నెరప్రవృతిని మార్చుకోవాలి.**



చందుర్తి మార్చి 19(నిజం న్యూస్):చందుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో గంజాయి కేసులలో పట్టుబడిన వారికి ఈ రోజు చందుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాగలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని చందుర్తి సర్కిల్ సి.ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. అనంతరం సి.ఐ మాట్లాడుతూ...సర్కిల్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జిల్లా ఎస్పీ నేతృత్వంలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్, డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు.

## కాజీపేట రైల్వే డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**- రాజ్యాసభలో ఎంపి రవిచంద్ర డిమాండ్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 19,( నిజం న్యూస్)రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ( బి ఆర్ ఎస్) కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలనీ పలు కొత్త రైళ్లు ప్రకటించాలని, రైల్వే ద్వారా తెలంగాణకు రావాల్సిన, చేయాల్సిన పనులను రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో డిమాండ్ చేశారు

## విద్యార్థుల ఫోటోలతో క్యాలెండర్ ఆవిష్కరణ



చందుర్తి మార్చి 19(నిజం న్యూస్): చందుర్తి పాఠశాలలో విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి శ్రీ వినయ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ మన మండలంలో ఉన్నటువంటి ఏకైక( పీఎం శ్రీ పాఠశాల ఎంపీపీస్) చందుర్తి పాఠశాల చాలా అద్భుతమైన వినూత్న కార్యక్రమాలను చేపడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల వ్యక్తిగత ఫోటోలతో కూడినటువంటి క్యాలెండర్ను రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిస్తూ విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఆదరాభిమానాలను చూరకుంటుందని ఇదే ఆనవాయితీని మున్ముందు కొనసాగిస్తూ పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంపొందించడానికి ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, గుర్రం బాలకిషన్, ప్రసాద్, శ్రీధర్, రవి, నరేష్, అనిత, మమత, స్వప్న జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రు లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



తొర్రూరు మార్చ్ 19(నిజం చెప్పుతాం)ఈ నెల 23న హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ ఉమ్మడి డివిజన్ మాజీ అధ్యక్షుడు, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమన్వయ కమిటీ సభ్యులు మేకల కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నామని, నాటి అనుభవాలను గుర్తు చేసుకునేందుకే ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మెరుగు రమేష్, లాకావత్ యాదగిరి నాయక్, యనమల కిరణ్,బొల్లం సుధాకర్,సిరికొండ విక్రమ్, ఓలాద్రి వెంకన్న,సాయి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అంకెల గారడీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క



**- వ్యవసాయ సంక్షేమ రంగాల్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**- బిఆర్ యస్ నేత తొర్రూరు మండలం మాజీ జడ్పీటిసి మంగళపెల్లి శ్రీనివాస్**

తొర్రూరు మార్చ్ 19(నిజం చెప్పుతాం)2025-26 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో బడుగులకు సామాన్యులకు, దళితులకు ,ఆదివాసి గిరిజనులకు ,మహిళలకు మరియు నిరుద్యోగ యువతకు ఆశించిన రీతిలో సంక్షేమ పథకాలకు రాయితీల గురించి పేర్కొనలేదు. ఈ బడ్జెట్ పూర్తిగా సంక్షేమ వ్యవసాయ రంగాన్ని, సాంకేతిక విద్యా వైద్య రంగాన్ని విస్మరించింది , గత సంవత్సరం బడ్జెట్లో కేటాయించిన విధంగా ఖర్చు పెట్టకుండా పేదలకు అన్యాయం చేసింది. స్కిల్ డెవలప్మెంట్ గాని ఇతర వృత్తిని నైపుణ్యత కార్యక్రమాల్ని అభివృద్ధి పరుస్తామని గొప్పలు చెప్పుతున్న ప్రభుత్వం బడ్జెట్లో ఆశాజనకమైన కేటాయింపులు చేయడం దురదృష్టకరం. కుల వృత్తులపై ఆధారపడిన దళితులు, గొల్ల కురుమలు, ముదిరాజులు గంగ పుత్రుడు , గౌడ కార్మికులకు చేనేత వృత్తిదారులకు బీడీ కార్మికులకు అనేకమందికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం జరిగింది అమలు చేయుటకు నిర్దిష్టమైన కేటాయింపులు లేవు పేపర్ మీద మాత్రమే కనబడతాను ఇది పూర్తిగా పేదలను విస్మరించిన బడ్జెట్ గా బీఆర్ఎస్ చూస్తుంది.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చిన్న భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేయుటకు కావలసిన బడ్జెట్ అసంపూర్తిగా ఉన్నది.

# ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ. 18 వేలు బడ్జెట్లో ప్రకటించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**
**- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఆశాల ధర్నా**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 19,( నిజం న్యూస్).రాష్ట్ర బడ్జెట్ లో ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ప్రకటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ అద్వైత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశాలకు ఫిక్స్ వేతనం ప్రకటించే వరకు పోరు తప్పదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 2024 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు నెలకు రూ.18,000/- ఫిక్సిడ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఎస్ఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50 వేలు మట్టిఖర్చులు చెల్లించాలని, టార్గెట్లు రద్దు చేయాలని, ప్రతి ఆదివారం, పండగలు సెలవులుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, వేతనంతో కూడిన 20 రోజులు క్యాజువల్ సెలవులు, 6 నెలల మెడికల్ సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. 2022 నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని, ఆసుపత్రుల్లో రెస్ట్రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల 24 చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్ర, రమాదేవి, నళిని, స్వరూప, రమ, ఆసియా, విజయ, జయసుధ, నిర్మల, సోమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శిక్షణ కార్యక్రమం



**- జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు.**

ఏటూరునాగారం(ములుగు) మార్చి19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్స్ మరియు స్టాఫ్ నర్స్ లకు డిజిటలైజేషన్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగి వివరాలను ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ సిస్టంపోర్టల్ నమోదు ద్వారా రోగి వివరాలు మెడికల్ రిపోర్ట్స్ మరియు తీసుకునే చికిత్సను వివరాల హిస్టరీ నిక్షిప్తమై ఉండడం వలన మరి ఎప్పుడైనా వ్యాధి ముదిరి జిల్లా స్థాయిలలో చికిత్సను పొందేటప్పుడు ఈ వివరాలు ఉపయోగపడతాయని దీనివల్ల సమయము ఆదాయి రోగికి తక్కువ టైంలో మెరుగైన వైద్య సేవలు అందించవచ్చునని గోపాల్ రావు తెలిపారు

# నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ...

**- ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలి.**
**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**
**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ, సుధీర్ రాంనాథ్ కేకన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్19, (నిజం న్యూస్).నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా స్టేషన్ ఆవరణ, సిబ్బంది బస చేసే ప్రాంతాలు, స్టేషన్ గదులు పరిశీలించి, పరిశుభ్రతపై ఆరా తీశారు.ఆ తర్వాత స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ, ప్రస్తుతమున్న కేసుల విచారణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి దర్యాప్తు వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ఉండాలని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా, నాణ్యతతో దర్యాప్తు చేయాలని ఎస్ హెచ్ ఓ కు సూచనలు ఇచ్చారు.సైబర్ నేరాలు %-% అవగాహన అవసరం.జిల్లాలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా విద్యావంతులు ఎక్కువగా ఈ నేరాలకు గురవుతున్నారని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగ్స్, ఫేక్ లింక్స్, మోసపూరిత యాప్స్ ద్వారా యువత నష్టపోతున్నారని, అందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా వేదికగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని హెచ్చరించారు.సిబ్బందికి మార్గదర్శకాలు.స్టేషన్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు 24/7 అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని చెప్పారు. స్వయంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొర్రుర్ డీఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ గణేష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఫోరం ,ములుగు జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ




ఏటూరునాగారం(ములుగు) మార్చి19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఫోరమ్ ములుగు జిల్లా (టీఎన్జీవోస్ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ రజిత మరియు కార్యదర్శి ఎం సుదర్శన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ముఖ్యఅతిథిగా హాజరై వెటర్నరీ ఫోరం నూతన క్యాలెండర్ నుఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ ఫోరం కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు కలిసికట్టుగా సంఘటితంగా పోరాడితేనే సమస్యల్ని పరిష్కరించుకోగలుగుతామని ఉద్యోగుల హక్కుల సాధనకై అందరు ముందుకు రావాలని కార్యవర్గ సభ్యులకి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఫోరం అధ్యక్షురాలు సిహెచ్ రజిత మాట్లాడుతూ టీఎన్జీవోస్ గొడుగు కింద తమరిని చేర్చుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి ఎ .కుమారస్వామి, మహిళా విభాగం కోశాధికారి వి.కవిత, వెటర్నరీ ఫోరం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బోర్ల కింద పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి

**- జిల్లా లోని పలు మండలాలలోని గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ ఫామ్, మామిడి, జామ, నిమ్మ, పనస, సపోటా, కూరగాయలు, పూలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలించిన మరియన్న.**
**- పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించిన మరియన్న.**
**- పంట మార్పిడితో రైతులు అధిక ఆదాయం పొందవచ్చు.**
**- పండ్ల తోటలలో అంతర్పంటలుగా కూరగాయల సాగు.**
**- ఈ విధంగా రైతు ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదా యం పొందవచ్చు.**
**- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 19,( నిజం న్యూస్)బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలనీ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. ఆయిల్ పామ్ గెలలు ఒక టన్నుకు రూ.20,871/-బుధవారం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న డోర్నకల్, కురవి, సీరోల్, మహబూబాబాద్ మండలాల్లోని పలు గ్రామాలలో సాగులో వున్న ఆయిల్ పామ్, మామిడి, జామ, నిమ్మ, పనస, సపోట, కూరగాయలు, పూలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలించి పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలిపినారు. వేసవిలో షేడ్ నెట్లలో కూరగాయల సాగు, పూల సాగు వలన ఆదాయం పొందవచ్చు. సేంద్రియ పద్ధతులు పాటించాలి అని తెలిపినారు. మామిడి, జామలో ఫ్రూట్ బ్యాగింగ్, ఆయిల్ పామ్ తోటలో నల్ల కొమ్ము పురుగు నివారణ, వేసవిలో పంటల సాగులో పలు మెళకువలను పాటించాలని సూచించారు. ఉద్యాన పంటల సాగు లాభదాయకం - పంట మార్పిడితో అధిక ఆదాయం-పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు : మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ క్షేత్ర సందర్శనలో రైతులు పంతంగి వెంకటేశ్వర్లు, వెన్నబోయిన కొండలరావు, కొప్పుల వెంకటరెడ్డి, నర్సయ్య, అంజయ్య, ఆయిల్ ఫెడ్ అధికారి బాకి నాగరాజు, బిందు సేద్య అధికారి అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల గొంతుకగా నిలిచిన మల్లు స్వరాజ్యం

**- విప్లవ ధ్రువతార మల్లు స్వరాజ్యం.**
**- ఐద్వా మండల కార్యదర్శి బొల్లం మమత**




తొర్రూరు మార్చి 19(నిజం చెప్పుతాం)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ ధృవ ద్వారా కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అమ్మ అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత అన్నారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం తృతీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం మమత మాట్లాడుతూ, చిన్ననాడే పోరాట పందను ఎంచుకొని వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలని నైజాం ను గద్దె దించాలని నినాదంతో సాగిన మహత్ర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామి అయి పోరాడిన ధీర వనిత మల్లు స్వరాజ్యం అని వారు కొనియాడారు. అణగారిన వర్గాలకు హక్కుల గొంతుకగా నిలిచారు, మహిళా హక్కుల కోసం నిర్విరామంగా కృషిచేసిన యోధురాలు మల్లు స్వరాజ్యం ని స్మరించుకునే అవసరం ప్రతి ఒక్కరికి ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం లో ప్రముఖ భూమిక పోషించి మహిళా హక్కుల కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్న నాయకురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా, భూస్వాములు ఆమె సొంత ఇంటిని ధ్వంసం చేసిన, స్వరాజ్యమును పట్టిస్తే బహుమతులు ఇస్తామని నాటి సర్కారు ప్రకటించిన కూడా మొక్కవోని ధైర్యంతో నిలిచిన పోరాట యోధురాలు స్వరాజ్యం అని వారి సందర్భంగా గుర్తు చేశారు. మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో ఈరోజు మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా, మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వారి స్ఫూర్తితో మహిళలందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, తిమ్మిడి రమ, ఎల్లమ్మ, వీరమ్మ ,సునీత , స్వరూప ,రిత్విక, అఖిల, పూర్ణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) మార్చి19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ భాగస్వామ్యం అయినటువంటి విద్యాశాఖ సిబ్బందికి, పరీక్షలు రాయంబోతున్నటువంటి జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ముందస్తుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆల్ ది బెస్ట్ తెలియజేయడం



జరిగింది.పరీక్ష పూర్తయ్యే వరకు ఎటువంటి కరెంట్ కటింగ్ ఉండకూడదని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీసం ఇద్దరూ పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది మెడికల్ కిట్ తో అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలోనిమగ్నమైనటువంటి విద్యాశాఖ, వివిధ సహకార శాఖల సిబ్బందికి క్రింది సూచనలు చేయడం జరిగింది.

# కన్నాయిగూడెం ఉదయం బస్ వేళలో మార్పు

ఏటూరునాగారం(ములుగు) మార్చి19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం పదవ తరగతి పరీక్షల దృష్ట్యా ఉప్పనపల్లి, కన్నాయిగుడెం మండలం బస్సు ఉదయం 6.30 గంటలకు బదులుగా ఉదయం 7.30 కు మార్చబడినది.అలాగే బండారు పల్లి మోడల్ స్కూల్ కి



ఎస్సెస్సి పరీక్షల దృష్ట్యా ప్రత్యేకంగా ఒక ట్రిప్ ములుగు బస్ స్టాండ్ నుండి ఉదయం 8.30 గంటలకు బండారు పల్లి కి నడపడం జరుగుతుంది. ఇట్టి బస్సు సౌకర్యాన్ని ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరగు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, బస్సు సమయం మార్పు నకు అందరు గమనించి, సహకరించాలని బుధవారం రోజున వరంగల్ -2 డిపో మేనేజర్ వి.జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఏటూరునాగారం(ములుగు) మార్చి19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు,ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు 2020 సంవత్సరంలో ఎల్.ఆర్.ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ప్రస్తుతం ఫీజు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని, ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ 2020 కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించామని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఎవరైనా ఈనెల 31వ తేదీ లోగా చెల్లిస్తే 25 శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తు అధికారులు పరిశీలించి రెండు రోజుల్లోనే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని అన్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్నివినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

**- బడ్జెట్ కాగితాల్లోనే పెంచుతూ ఖర్చును తుంచుతారా?**

**- కేవీపీఎస్ జిల్లాస్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 19,( నిజం న్యూస్).నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష, అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.బుధవారం మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లాఉపాధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో 3.04965 కోట్ల రూ. లతో నేడు బడ్జెట్ పెట్టిందని షెడ్యూల్డ్ కులాల సంక్షేమం క్రింద 40.232 కోట్ల రూ. లు కేటాయించిందని ఈ బడ్జెట్ ప్రతి ఏటా కాగితాల్లోనే అంకెలు పెరుగుతున్నాయని ఖర్చు మాత్రం తుంచుతున్నారని విమర్శించారు బడ్జెట్లో కేటాయించిన ప్రతి పైసలు దళిత సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు గత ఏడాది ఖర్చు చేయని బడ్జెట్లో ఈ ఏడాది బడ్జెట్ తో క్యారీ ఫార్వర్డ్ చేసి ఖర్చు చేయాలన్నారు.నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు. వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు. కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ, కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం జస్టిస్ పున్నయ్య కమిషన్ నాటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు జిల్లాలో కులవివక్ష అంటరానితనంపై ప్రతిఘటన పోరాటాలు నిర్వహించామన్నారు నేటికీ చాప కింద నీరు లాగా కులవివక్ష కొనసాగుతుందని ఈ వివక్షను రూపుమాపడానికి నేటి చదువుకున్న విద్యావంతులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు నూటికి 55 శాతం ఉన్న దళిత గిరిజనులు ఈ జిల్లాలో వివక్షకు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు పూర్తిస్థాయిలో అందరూ సహకరించాలని కోరారు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ,జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు. కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు. కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు .ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, చింత ఎల్లయ్య, మందుల మహేందర్ ,మందుల యాకూబ్ ,జిల్లా కమిటి సభ్యులు పెంట్రుక వెంకట్రాములు, సోమారపు ఎల్లయ్య, నిడిగొండ చంటి, సదువాల అనిల్ కుమార్, శేషం ప్రశాంత్, మచ్చ వెంకన్న, కొమ్ము శ్రీను, సూర్ణపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

**- వడదెబ్బ, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రాస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో విస్తృత ప్రచారం కలిగించాలి.**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,మార్చి 19,( నిజం న్యూస్).ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుగుణంగా జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, లతో జిల్లాస్థాయి వాతావరణ మార్పుల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు పాటిస్తు వడదెబ్బ నుండి ఎలా చర్యలు తీసుకోవాలనే పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అన్ని సాధనాల ద్వారా విస్తృత ప్రచారం కలిగించి ఎండ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిపల్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలకు సమయం లో మార్పులు చేసి వారికి కావలసిన త్రాగునీరు, ఓఆర్ఎస్ తదితర వసతులు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.జిల్లాలోని పశుసంవర్ధక శాఖ అధికారులు పశు సంపద సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలకు తెలియపరచాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ సంబంధిత అధికారులతో సమన్వయ పరచాలని సూచించారు. నిత్యం అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.దాదాపుగా ఉదయం 11 గంటల లోపు వ్యవసాయ మున్సిపల్ గ్రామపంచాయతీ తదితర సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్, తదితర మందులు ముందస్తు గా సిద్ధం చేసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్స్, జన సంద్రాలు కలిగిన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఎండ దెబ్బ వలన ఎవరికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల నివేదిక ప్రతినిత్యం జిల్లా అధికారులు సంబంధిత సిబ్బందికి తెలియపరచాలని సూచించారు.ఈ సమావేశం అనంతరం ఎండ దెబ్బ నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఏ ఓ విజయనిర్మల, ఉద్యానవ, శాఖ అధికారి మరియన్న, ఉప వైద్యాధికారిని డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హాల్ టికెట్ ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేసే స్కూల్ ల గుర్తింపును రద్దు చేయాలి..

**- ఫీజులు కట్టకపోతే హాల్ టికెట్ ఇవ్వం - ఇది స్కూల్ లా, వ్యాపార సంస్థలా?**

**- విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ స్కూల్ లను మూసివేయాలి..**

**- ప్రైవేట్ స్కూల్ ల అక్రమాలపై ఎందుకు దృష్టి సారించడం లేదు.**

**- ప్రైవేటు స్కూల్ లపై ప్రభుత్వ విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలి..**

**- ప్రైవేట్ స్కూల్ ల ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష జరిపి నియంత్రణ విధించాలి.**

**- బానోతు దేవేందర్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 19, (నిజం న్యూస్)విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు హద్దు మీదిపోతున్నాయని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని అనేక ప్రైవేటు స్కూల్ లు పరీక్షల సమయాన్ని ఆసరాగా చేసుకొని తల్లిదండ్రులపై భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఫీజులు చెల్లించకపోతే హాల్ టికెట్ ఇవ్వం అంటూ విద్యార్థులను బెదిరిస్తున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఒత్తిడికి గురవుతున్నారు. ఈ అసహ్యకరమైన ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తూ పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తు విద్యను వ్యాపారంగా మార్చిన స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలకు అనుమతించేందుకు భారీ మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్నాయి. ఇది నేరం మాత్రమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ ల యజమాన్యాలు తమ లాభాల కోసమే విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నాయి అని అన్నారు. ప్రైవేట్ స్కూల్ లు విద్యార్థులను ఆదాయ వనరులుగా మార్చి లక్షల రూపాయలు దండుకోవడం ఇప్పుడు పరిపాటిగా మారింది. వార్షిక ఫీజులు యూనిఫామ్, బుక్స్, ఇతర చార్జీలు పేరిట తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తున్నాయి. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు స్కూల్ యజమాన్యాలకు ఇంకా తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వారు తెలిపారు. ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇది విద్య వ్యవస్థను నిర్వర్యం చేసే దుర్మార్గ చర్య ప్రభుత్వం దీనిపై స్పందించకపోతే పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తక్షణమే విద్యార్థులకు ఇబ్బంది పెట్టకుండా విద్యార్థులు హాల్ టికెట్లు విద్యార్థులకు ఇచ్చేయాలని కోరారు. విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేసే ప్రైవేటు స్కూల్ ఏదైతే ఉంటుందో ఆ యొక్క స్కూల్ గుర్తింపుని రద్దు చేసే దిశగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, వినేష్, ప్రకాష్, కళ్యాణ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అవసరాలకు మేరకు ఇసుక వాడుకోవడానికి అందుబాటులో ఉన్న రీచులను వెరిఫై చేసి నివేదిక ఇవ్వాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 19 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక అవసరాలకు మేరకు ఇసుక వాడుకోవడానికి అందుబాటులో ఉన్న రీచులను వెరిఫై చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఖిల్లా ఘన్పూర్ మండల పరిధిలోని కమాలుద్దీన్ పూర్, పెద్దమందడి మండల పరిధిలోని చిలకటోని పల్లి, మదనాపురం మండల పరిధిలోని కరివేన, దుప్పల్లి, ఆత్మకూరు మండల పరిధిలోని వీరరాఘవపురం రీచ్ లను వెరిఫై చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాలో అక్రమంగా ఫిల్టర్ ఇసుక దందా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా జిల్లాలో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించడానికి వీలులేదని, ఎవరైనా ఇసుక అవసరం ఉంటే మన ఇసుక వాహనం ద్వారానే బుక్ చేసుకోవాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో మైనింగ్ అధికారి గోవిందరాజు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, సి సెక్షన్ సూపర్డెంట్ కిషన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2024-25 రబీ సీజన్ కు రైతుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 19 (నిజం చెపుతాం) బుధవారం కలెక్టర్ తన చాంబర్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి రబీ సీజన్ వరి కొనుగోలు పై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్ కు సంబంధించి రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ రెండో వారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు , అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఆయా గ్రామాల పరిధిలో ధాన్యం ఉత్పత్తిని బట్టి గ్రామంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి, సన్న రకం ఎన్ని పెట్టాలి, దొడ్డు రకం ఎన్ని పెట్టాలి అనేది పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు, టార్పాలిన్ ల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో వరి కొనుగోలు కేంద్రాల్లో టెంటు, తాగునీటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్ కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రతిరోజు రిజిస్టర్ మైంటైన్ చేయాలని, రైతులు ధాన్యం తెచ్చిన రోజు నుంచి ఏ ఏ రోజుల్లో ఎంత తేమ శాతం ఉంది అనే విషయాలు రిజిస్టర్లలో రాయాలని చెప్పారు. మార్చి 25 లోపు బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే మిషన్లు అందుబాటులోకి తెచ్చుకోవాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా, ఏఈఓ లకు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సన్న రకం ధాన్యాన్ని గుర్తించే విధానంపై ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా, రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు ఇస్తేనే వారికి ధాన్యం కేటాయించడం జరుగుతుందని, బ్యాంకు గ్యారంటీలు ఇవ్వని వారికి ధాన్యం కేటాయించడం ఉండబోదని స్పష్టం చేశారు.వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డిఆర్డిఓ ఉమా దేవి, పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్ , జిల్లా సహకార శాఖ అధికారి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలు ఎండుతున్న పట్టించుకోరా

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19 (నిజం చెపుతాం).కడం ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీటిని విడుదల చేయడంలో జాప్యం చేస్తూ వరి పొలాలను ఎండబెడుతున్న కడం ప్రాజెక్టు ఈ ఈ పై చర్య తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. కడం ప్రాజెక్టు ఈ ఈ సమయపాలన పాటించకుండా నీళ్లు వదలడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఎనిమిది రోజులు నీళ్లు వదిలి ఏడు రోజులు నీళ్లు బంద్ చేయాల్సి ఉండగా ఐదు నుండి ఆరు రోజులు మాత్రమే నీళ్లు వదలడం పది రోజులు బంద్ చేయడం వలన వరి పొలాలు ఎండిపోతున్నవి.వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ తిరుపతి హెచ్ఆర్పీ జిల్లా అధ్యక్షులు సురకంటి ఎల్లారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బరికుంట గంగారం, గడ్డం రాజేష్ పాల్గొన్నారు...అభినందనలతో డాకూర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

# పాలకులు మారిన, పరిస్థితులు మారని ఏంజీఎం హాస్పిటల్ పరిస్థితులపై వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా

**- బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 18(నిజం న్యూస్ )వరంగల్ లోని ఏంజీఎం హాస్పిటల్ ముందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకులు మారిన, పరిస్థితులు మారని ఏంజీఎం హాస్పిటల్ పరిస్థితులపై చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందేర్ రెడ్డి అలాగే ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ఎంతో మంది పేదవారు నర్సంపేట ప్రాంతం నుండి వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ లో చేరడం జరుగుతుంది, కానీ హాస్పిటల్ లో కావలసిన సదుపాయాలు లేక హాస్పిటల్ లో పట్టించుకునే వారు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే అక్కడ సరిగ్గా వైద్యం అందగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఉండవలసి వస్తుందని మండిపడ్డారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉంటూ ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే సరైన సదుపాయాలు లేక తన ప్రాణాలను ఎలా కాపాడుకోవాలని తెలియక పేద ప్రజలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడం జరిగింది. కావున ఇప్పటికైనా ప్రజా పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది, లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, మరియు రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.




# గిరిజనుల సాగు భూముల పట్టాలు చేసేవరకు బిజెపి పోరాటం

**- బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 19 (నిజం చెపుతాం)నేడు ఖిల్లా ఘనపూర్ మండలం మామిడివాడ శివారులోని గిరిజన తండా వాసుల భూముల పట్టాల సాధనకై ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో భూముల పరిశీలనకై వచ్చిన ముఖ్యఅతిథి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్ జిల్లా అధ్యక్షులు డి నారాయణ గారితో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం మామిడిమాడ శివారు సర్వే నెంబరు 339 లోని 463 ఎకరాల భూమి కొరకై వెనికి తండా, ముందరి తండా, మేడి బావి తండా, కర్నే తండా, ఆముదం బండ తండా, చిన్న పేరు తండా, మిత్యా తండా మరియు భీముని తండా తదితర ఎనిమిది గిరిజన గ్రామాలలో 70 యేళ్ళుగా సాగు చేస్తున్న భూముల పట్టాల కొరకై 150 గిరిజన కుటుంబాలు ఉద్యమం చేయడం చాలా బాధాకరంగా ఉందని ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు హామీలిచ్చి మోసం చేశారని గిరిజనులకు పట్టాలిప్పించే వరకుబిజెపి పార్టీ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు.గతంలో వ్యవసాయ మంత్రిగా ఉన్న నిరంజన్ రెడ్డి 2018 ఎన్నికల్లో గెలిస్తే పట్టాలిప్పిస్తానని హామీ ఇచ్చి గెలిచాక మోసం చేశాడని వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల పేరిట దశాబ్దాలుగా గిరిజనులు సాగు చేస్తున్న వందలాది ఎకరాలను కొల్లగొట్టిన మాజీ మంత్రి గిరిజనులకు ప్లాట్ల పేరిట మోసం చేసి మహబూబ్నగర్ జిల్లాలో భూమి కోల్పోయిన రైతుకు వనపర్తి జిల్లాలో నష్టపరిహారం ఇప్పించి భూ కుంభకోణానికి పాల్పడ్డాడని ఆ ఆధారాలను త్వరలోనే బయటపెడతామని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మేఘా రెడ్డి గెలిచి 15 నెలలు అయినా కూడా గిరిజనుల సమస్యల పట్ల ఆలోచించే తీరిక లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై గిరిజనులు మోసం చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాడని అదే జరిగితే గిరిజనుల చేతిలో మేఘారెడ్డికి తీవ్ర పరాభవం తప్పదని హెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తితో ప్రత్యేక సంబంధం ఉందని ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గిరిజన సమస్యల సాధనకు ప్రయత్నం చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాలతో 463 ఎకరాల భూములు గిరిజనులకు పట్టా సాధించడానికి భారతీయ జనతా పార్టీ ఉద్యమ కార్యాచరణతో ముందుకు రాబోతున్నదని దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని సవాల్ విసిరారు




సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ ఎస్ టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి%డ% మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రాజు నాయక్ తిరుపతి నాయక్ రామకృష్ణ నాయక్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆగపోగు చాణక్య తదితరులు పాల్గొన్నారు

# చీర్కపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...

**- జమ్మి మల్లేష్ రేవల్లి మండలం యూత్ ప్రెసిడెంట్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 19 (నిజం చెపుతాం)వనపర్తి నియోజకవర్గం, ఏదుల మండలం, చీర్కపల్లి గ్రామంలో నేడు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందుకు, గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చీర్కపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు. రేవల్లి మండలం కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ జమ్మి మల్లేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు ఎస్సీ వర్గీకరణ అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారు ఉభయసభల్లో బిల్లులకు మంగళవారం ఆమోదం లభించడంతో అరుదైన ఘట్టం నిలిచిందని అభిప్రాయం కలుగుతుంది మేమెంతో మాకు అంత అంటూ రిజర్వేషన్లు వాటా కోసం వెనకబడిన వర్గాలు దశాబ్దాలుగా పోరాటాలు చేసిన పెద్దగా ఫలితం కనిపించలేదు తెలంగాణలో 2023 డిసెంబర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన, తర్వాత బీసీ రిజర్వేషన్లు పెంపు దిశగా చర్యలు తీసుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో కులగణన చేపడతామని ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం ప్రణాళికలు రచించారు, ప్రణాళిక లు నిర్వహించడంతో పాటు డెడికేటెడ్ కమిషన్ నియామకంతో బీసీల రిజర్వేషన్ల పెంపునకు బాటలు వేశారు. ఈ నేపథ్యంలో బీసీలకు విద్యాసంస్థల్లో ప్రవేశాలు నియామకాలు స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఉభయసభలు తాజాగా ఆమోదం తెలపడం చారిత్రక ఘట్టం. ఈ కార్యక్రమంలో చిర్కపల్లి గ్రామ అధ్యక్షుడు పరుశురాం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి



వెంకటస్వామి, రాముడు, కాసిం, మల్లయ్య, కోటయ్య, రాజేష్, పాల్గొన్నారు.

# పగటి పూట దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 19 (నిజం చెపుతాం)తాగుడుకు, జల్సాలు, కోడి పందేలు ఆడుటకు ఆడటం, ఇతర వ్యసనాలకు అలవాటుపడి త్వరగా ఎలాంటి కష్టం చేయకుండా డబ్బులు సంపాదించాలని తప్పుడు దారిలో గొర్రెల దొంగతనం చేసి పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్ళిన సంఘటన పానగల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.గతంలో జైలుకు వెళ్ళిన సమయములో జైలులో జడ్చర్లకు చెందిన మూర్తి పరిచయమయ్యిడు. తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనం చేస్తే బంగారు, వెండి వస్తువులు, నగదు దొరుకుతాయి. బంగారు, వెండి వస్తువులను అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించాడు. అతని మాటలకు ఆశపడిన నిందితులను పగటి పూట తాళం వేసి ఉన్న ఇళ్ళపై రెక్కి నిర్వహిస్తారు. పథకం ప్రకారం ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగుల గొట్టి బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు, నగదును దొంగిలించుకు పోవడం అలవాటుగా 8మార్చుకున్నారు.నేరస్తుల వివరరాలు ఎ 1 జలగరి ముత్తు తండ్రి లేటు ఆనంద్, వయసు: 31 సంవత్సరాలు, కులం: జలగరి, వృత్తి: మేస్త్రి, గ్రామం ప్యాటగడ్డ, వనపర్తి టౌన్,ఎ 2 దుల్లోల రాజు 5/0 చంద్రయ్య, వయస్సు: 30 సంవస్తరాలు, కులం: తెలుగు, వృతి: మేస్త్రి, గ్రామం గాంధీనగర్ కాలనీ, వనపర్తి టౌన్.ఎ 3 బొల్లిమోని అంజి ఏ స్వామి 5/0 శ్రీనివాసులు, వయసు: 26 సంవత్సరాలు, కులం:బోయ, వృత్తి: మేస్త్రి మరియు డ్రైవర్ గ్రామం శ్రీనివాసపురం గ్రామం



వనపర్తి మండలం.ఎ4 కిట్టుపై వ్యక్తులు చేసిన నేరములు: 16 దొంగతనం కేసులు వనపర్తి జిల్లాలో, 08 దొంగతనం కేసులు నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ మండలాల్లో పాల్పడి బంగారు, వెండి, నగదులను దోచుకున్నారు. ఈ విధంగా దొచుకున్న సొమ్మును జల్సాలకువినియోగించుకున్నారు.నేరస్తుల నుండి స్వాదీనం5 తులాల బంగారం, 3 లక్షల రూపాయలు. స్వాధీనం.నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును మరియు బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు,సిబ్బందిని సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి సీఐ,కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, చిన్నంబావి ఎస్సై, జగన్ వీపనగండ్ల ఎస్సై, రాణి, సిసిఎస్ ఎస్సైలు,జయన్న, రామరాజు. ఏ ఎస్సై, తిరుపతి రెడ్డి , ఐటి కోర్ సిబ్బంది, గోవింద్ మురళి కానిస్టేబుళ్లు, మురళి,సమరసింహా రెడ్డి, అభిషేక్, రాజ మోహన్,నవీన్ గౌడ్,రాంగోపాల్ వర్మ, అశోక్,అరవింద్, జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు అభినందించి నగదు రివార్డు అందజేశారు.కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు వనపర్తి సిఐ కృష్ణ ఎస్సైలు పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో నిర్మల్ ఎల్ఐసి ఏజెంట్ ల ధర్నా




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 19 (నిజం చెపుతాం)ఐ ఆర్ డి ఏ, కేంద్ర ప్రభుత్వం, భారతీయ జీవిత బీమా సంస్థ లు అవలంబిస్తున్న మొండివైఖరికి నిరసనగా బుధవారం ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో చేపట్టిన దేశ వ్యాప్త ఎల్ఐసి ధర్నా లో నిర్మల్ ఎల్ఐసి ఏజెంట్ లు పాల్గొన్నారు..ఈ సందర్బంగానిర్మల్ లియాపి అధ్యక్షలు గాండ్ల.నారాయణ,ప్రధాన కార్యదర్శి పుప్పాల.భాస్కర్ లు మాట్లాడుతూ పాలసిదారుకు పాలసీ పై బోనస్ పెంచడం, క్లాబాక్,%బా-ూ% తగ్గించడం జివస్టి ఎత్తివేయడం వంటి అంశాలపై దర్నాలో పాల్గొని మాటడటం జరిగింది. ఈ ధర్నా లో కోశాధికారి ముజ్జిగ.వినోద్ కుమార్ ,మాడ.చిన్నయ్య, పోతగంటి.మల్లేశం, బ్రహ్మవత్. రామారావు, కమతాల.శ్రీనివాస్, సందు. రాజేశ్వర్,రాజరపు.శ్రీనివాస్,కొండల్వార్.రాములు, కండికే.గౌతమ్, డి.గంగాదర్, పెండెం.శ్రీనివాస్, నిర్మల్ బ్రాంచ్ నుండి దాదాపు 50 మంది ఏజెంట్లు పాల్గొనడం జరిగింది అన్నారు...

# మాదిగ సంఘ" భవనానికి స్థలం కేటాయించాలని వినతి

**- గాజుల రవికుమార్.**



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 19 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలో మాదిగ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకు గారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అన్ని కుల సంఘాలకు భవనాలు ఉన్నాయని మాదిగ కుల సంఘానికి భవనం లేకపోవడంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోలేకపోతున్నామని తెలిపారు. వెంటనే స్థలం కేటాయించి భవనానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గాజుల రవి కుమార్,బండి ఆనంద్ ,కత్తి నరేందర్,కత్తి సురేష్ ,అడ్డిగా లక్ష్మణ్,శివ దాసరి,దర్శనం సాయన్న ,పడిగెల గంగాధర్,సాయేందర్ ,రాజేష్ ఆర్ట్స్ ,సుంకె ప్రభాకర్,కత్తి విష్ణు,బిక్క రాజేశ్వర్ ,బందిశీల సాగర్ తదితరులు ఉన్నారు

# లక్ష్మణ చందా లో ఘనంగా క్షీరాభిషేకం



**- ఏఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్.**

నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 19(నిజం చెపుతాం)రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ఏం సి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ అన్నారు. బీసీ రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ నిర్మల్ జిల్లా, లక్ష్మణ చందా మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తానని హామీ ఇచ్చి దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలల్లో శాసన ప్రక్రియను పూర్తి చేసిందని 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభించినట్లైందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల ఏఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓస రాజేశ్వర్, ప్రతాప్ రెడ్డి, నరేష్ రెడ్డి, ఆశన్న, సమ్మెట రవి, సుంకరి గంగయ్య, సుంకరి సురేష్, తాజా ముద్రపోయిన వినేష్ సుభాష్, బిట్లింగ్ నారాయణ, రామ్ రెడ్డి, లింగారెడ్డి, ముత్యం, మరియు గ్రామస్తులు , తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# దత్తత జిల్లాకు దక్కని ధనం

**- రాష్ట్ర బడ్జెట్ లో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గలకు అన్యాయం**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి. మర్చి 19 ( నిజం చెపుతాం) : ముఖ్యమంత్రి దత్తత జిల్లా ఆదిలాబాద్ కి ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామం పిప్రి కి బడ్జెట్ లో గుండు సున్నా ఇచ్చారని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ ఏద్దేవా చేశారు. అసెంబ్లీలో పొందుపరిచిన ఆర్థిక సంవత్సరం 2025 – 26 రాష్ట్ర బడ్జెట్ లో దత్తత జిల్లాకు ఈసారైనా ప్రత్యేక నిధులు కేటాయిస్తారని ఎదురు చూశామని కానీ దత్తత జిల్లాకు ధనం దక్కలేదని భట్టి విక్రమార్క పొందుపరిచిన బడ్జెట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దత్తత జిల్లా ఆదిలాబాద్ కు అన్యాయం జరిగిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నవంబర్ 25న ఆదిలాబాద్ లో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం కొత్త ప్రభుత్వంలో ఈ ఆదిలాబాద్ జిల్లాను ఇందిరమ్మ రాజ్యం దత్తత తీసుకుంటుందని మాట ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి తర్వాత ఇంద్రవెల్లిలో నాగోబా దర్శనానికి 2024 ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి హెూదాలో వచ్చి ఎన్నికల సమయంలో మాటిచ్చినం అని రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం అభివృద్ధి చేస్తామని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా 2 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్లు కేటాయించిన ఆదిలాబాద్ జిల్లాకి మాత్రం ఒక్క రూపాయి కూడా దక్కలేదని మజర్ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో విద్య ఉపాధి కొరకు మంజూరు అయిన ఇంజినీర్ కళాశాల, వ్యవసాయ కళాశాల, ఐటీ టవర్ అన్ని కేసీఆర్ ప్రభుత్వంలోనే వచ్చాయని మరి కాంగ్రెస్ దత్తత జిల్లాను ఏం అభివృద్ధి చేసినట్టు అని ప్రశ్నించారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయని రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి కేటాయించిన నిధుల లాగే ఆదిలాబాద్ జిల్లాకు కూడా మంజూరు చేసి అభివృద్ధి చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. కొడంగల్ డేవేలప్మెంట్ అతారిటీ లాగే ఆదిలాబాద్ జిల్లాను సైతం ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ ప్రజలను ఓట్ల కోసం మాత్రమే వాడుకోకుండా కొడంగల్ కు ప్రత్యేక నిధులు మంజూరు చేసి మోడల్ నియోజకవర్గం చేస్తానని జీవో నం. %మీా. చీశీ%. 14 ను విడుదల చేశారని మరి అలాంటిది దత్తత జిల్లా అయినా ఆదిలాబాద్ ను ఎందుకు పట్టించుకోవట్లేదు అని ప్రశ్నించారు మజార్

# ఆశా వర్కర్స్ కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

**- ఉదయం 6 గంటలకే చేరుకున్న ఆశా వర్కర్లు**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19(నిజం చెప్పుతాం) కలెక్టరేట్ బయట నుంచి లోపటికి ఎవరిని పోనీయకుండా నిర్బంధించడం జరిగింది.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న అన్ని డిపార్మెంట్ల అధికారులను కలెక్టర్ ఆఫీసులోకి వెళ్లకుండా అడ్డుకున్న ఆశా వర్కర్లు పోలీసులు ఆశ వర్కర్లకు వాగ్వాదం జిల్లా జాయింట్ కలెక్టర్ వచ్చి అందరూ ఆశ వర్కర్లతో మాట్లాడి వినతి పత్రం తీసుకొని రేపే లిప్రెసి సర్వే డబ్బులు మీ చేతికి ఇస్తామని హామీ, రాష్ట్ర ప్రభుత్వానికి మీ కోర్కెలను తెలియజేస్తానని హామీ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్మల్ జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఉదయం 6 గంటలకే కలెక్టర్ కార్యాలయం ముందుకు చేరుకొని కార్యాలయ సిబ్బందిని ఎవరిని లోపలికి ఎల్లనీయకుండ ఆశ వర్కర్లు దిగ్బంధనం చేశారు. అక్కడకు చేరుకున్న పోలీస్ అధికారులు పోలీసులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఆశ వర్కర్ ల నినాదాలతో కలెక్టరేట్ దద్దరిల్లింది. పోలీసులు ఆశ వర్కర్లు అందరూ కలెక్టరేట్ లోపలికి వెళ్దాము రండి అన్న భీష్మించుకు కూర్చున్న ఆశా వర్కర్లు. కలెక్టర్ దగ్గరికి అందరం కలిసి పోదామని చెప్పిన ఆశ వర్కర్లు వినకుండా కలెక్టర్ బయటికి రావాలని పట్టుబట్టడంతో తప్పని పరిస్థితుల్లో జాయింట్ కలెక్టర్ వచ్చి వినతి పత్రాన్ని తీసుకొని వెంటనే మీరిచ్చిన వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని స్థానికంగా ఉండే సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆశ వర్కర్లు బయట ఉన్న సిబ్బందిని ఆశ వర్కర్లు లోపలికి పంపించడం జరిగింది ఈ సందర్భంగా బొమ్మె నసురేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు ఫిక్సుడు వేతనం రూపాయలు రూపాయలు 18000 బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు .ఆశ వర్కర్లకు ఇన్సూరెన్స్ 50 లక్షలు వర్తింపచేయాలని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని ,పారితోషకం లేని పనులను ఆశ వర్కర్లతో చేయించరాదని ఆశ వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని, పిఎఫ్ – ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,పండగ సెలవులు, వారాంతపు సెలవుల కు సర్కులర్లు ఇవ్వాలని , ఆశలకు ప పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గంగామణి, ఉపాధ్యక్షులు చంద్రకళ, భాగ్య, విజయ, సరిత, ఇంద్రమాల నంద, జిల్లా సహాయ కార్యదర్శులు, జ్యోతి, శ్యామల, సుగుణ, మౌనిక, సులోచన, జిల్లా కోశాధికారి రామలక్ష్మి కమల,విజయ, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం డీసీసీ అధ్యక్షులు...



నిర్మల్ జిల్లా బ్యూరో, మార్చి 19(నిజం చెపుతాం) రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తానని హామీ ఇచ్చి దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలల్లో శాసన ప్రక్రియను పూర్తి చేసిందని 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభించినట్లైందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహా రెడ్డి ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉప అధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి ,సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఎంబడి రాజేశ్వర్,కౌన్సిలర్లు కత్తి నరేందర్,ఎస్పీ రాజు ,రామకృష్ణ , దర్శనం చిన్నయ్య, ఆలయ కమిటీ చైర్మన్ లు గంగోని భూరాజ్ ,కొండ శ్రీనివాస్ ,కొడుకుల శ్రీకాంత్ కొండ్రు రామ్ రెడ్డి ,గాజుల రవి కుమార్,అయ్యన్నగారి పోశెట్టి ,బండిశీల సాగర్ ,చిరంజీవి. నరేందర్,కత్తి సురేష్ , కత్తి విష్ణు ,బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలు ఎండుతున్న పట్టించుకోరా



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19(నిజం చెపుతాం).కడం ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీటిని విడుదల చేయడంలో జాప్యం చేస్తూ వరి పొలాలను ఎండబెడుతున్న కడం ప్రాజెక్టు ఈ ఈ పై చర్య తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. కడం ప్రాజెక్టు ఈ ఈ సమయపాలన పాటించకుండా నీళ్లు వదలడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఎనిమిది రోజులు నీళ్లు వదిలి ఏడు రోజులు నీళ్లు బంద్ చేయాల్సి ఉండగా ఐదు నుండి ఆరు రోజులు మాత్రమే నీళ్లు వదలడం పది రోజులు బంద్ చేయడం వలన వరి పొలాలు ఎండిపోతున్నవి.వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ తిరుపతి హెచ్ఆర్పీ జిల్లా అధ్యక్షులు సురకంటి ఎల్లారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బరికుంట గంగారం, గడ్డం రాజేష్ పాల్గొన్నారు...అభినందనలతో డాకూర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

# బీసీ ఉప కులాల వాటాను ప్రకటించండి...

**- సుంకేటపో శెట్టి తెలంగాణాబీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్. జిల్లా**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19 (నిజం చెప్పుతాం)బీసీలకు 42. శాతం రిజర్వేషన్ల ను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంఘాల తరపున ధన్య వాదములు, అదే విధంగా బీసీ ఉపకులలైన ఏ. బి. సి. డి. గ్రూపు లొ ఉన్న వారికి గ్రూపు ల వారిగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను ప్రకటించాల్సిన, బాధ్యత కుడరాష్ట్రా ప్రభుత్వం పై ఉందని, తెలంగాణాబీసీ. ఏ. కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్, జిల్లా కన్వీనర్ సుంకేటపో శెట్టి నేడు భైంసా లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.ఈసందర్భంగా, పో శెట్టి మట్లాడుతూ బీసీ లోఉన్న చేతి వృత్తులు, సేవ కులాల, సంచార జాతుల వారువిద్య ఉద్యోగా ఆర్థిక సామాజిక, రాజకియ రంగాలలో ఎంతో వెనక బడిఉన్నారు. వీరికోసం ఏ. బి. సి. డి. వర్గీకరణ ప్రకారం వీరికి సకల సామజిక రంగాల్లో రావాల్సిన రిజర్వేషన్లను కేటాయించి అమలు జరపాలని డిమాండ్ చేశారు. అంతె కాక రానున్న స్తానిక ఎన్నికలల్లో ఈ వర్గాల వారు రాజకీయంగా ఎదగటానికోసం, ఏ. బి. సి. డి. వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లను అమలుజరిపి వీరి అభివృద్ధి కోసం కృషిచేయాలని, అయన అన్నారు. ఎందుకంటె ఇంత వరకు స్థానిక ఎన్నికలో కనీసం గ్రామా పంచాయతీ సభ్యునిగా కూడా లేని కుళాలు ఉన్నాయని ఆయనఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇలాంటి కులాల వారు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ లుగా లేని కుళాలైన, రజక, నాయి బ్రాహ్మణ, గంగా పుత్ర, వడ్డెర, మెదరి, మేర, జంగం,బుకయ్యవార్లు, వడ్రంగి. కమ్మరి కుమ్మరి ఔషలి, తది తరకుళాలెఎన్నో రాజ్యాధికారానికి, అంటరాని వారిగా సమాజంలో ఉన్నారు. వీరందరు కనీసం స్తానిక ఎన్నికలల్లో గెలవాలి, అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా ఈ వర్గాల కోసం ఏ. బి సి. డి. వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లను అమలు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుంకేటపో శెట్టి డిమాండు చేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణనికి శ్రీకారం



తలమడుగు మర్చి 19 ( నిజం చెపుతాం ) : తలమడుగు మండలనీకి ఈజీఎస్ పనులలో భాగంగా జిల్లా ఎంపీ గోడం నగేష్ సీసీ రోడ్స్ మంజూరు చెయ్యడం జరిగిందని బీజేపీ నాయకులు తెలిపారు బుధవారం బరంపూర్ గ్రామంలో 8 లక్షల 50 వేల రూపాయలతో పనులు ప్రారంభించరు వారు మాట్లాడుతూప్రజల అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని తలమడుగు మండలం లోని వివిధ గ్రామాలు అయినా కుచులపూర్ 13 లక్షలు పల్సికే 7 లక్షలు లింగి 3 లక్షలు సుంకిడి 5 లక్షలు తలమడుగు 10 లక్షలు ఉండం9 లక్షలు కోడద్ 3 లక్షలు కజ్జర్ల 5 లక్షలు దేవాపూర్ 10 లక్షలు పల్లి బి 4 లక్షలు అర్లికే 8 లక్షలు చర్లపల్లి 7 లక్షలు ఝరి 5 లక్షలు మందగూడ 3 లక్షలు బరంపూర్8 లక్షల 50 వేల చొప్పున మొత్తము 1 కోటి 50వేల రూపాయలు మండలానికి కేటాయించినందుకు అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ కీ మండల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తల తరఫున కృతజ్ఞతలు తెలుపారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్ బీజేవైఎం మండల అధ్యక్షులు దాతాజీ కిరణ్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గోడం భుజంగరావు నారాయణరెడ్డి బోండ్ల వెంకటస్వామి శ్రీనివాసరెడ్డి శ్రీనివాస్ మహేందర్ యాదవ్ అశోక్ రవి రెడ్డి అశోక్ రెడ్డి సంజయ్ సురేందర్ పురుషోత్తం మహేందర్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం

**- పి డి ఎస్ యు**
**- నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 19 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ అన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57% అంటే 23108 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించుకుంది దాన్ని కూడా అమలు చేయాలని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ బడ్జెట్ తో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయడం సాధ్యం కాదని అన్నారు రాష్ట్రంలో విద్యాభివృద్ధి బాగుపడాలంటే రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 20% శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం తక్షణమే రాష్ట్ర బడ్జెట్ను సవరించి విద్యారంగానికి అధిక నిధులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాం లేనియెడల ఈనెల 21న అసెంబ్లీ ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రాజు, నవీన్, వెంకటేష్ రాహుల్, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు

# బీసీ బిల్లు దేశానికే మార్గదర్శకం



**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి**

తలమడుగు మర్చి 19 ( నిజం చెపుతాం ) : బీసీ రిజర్వేషన్ల బిల్లు, %ాజ% వర్గీకరణ బిల్లు ఆమోదం తెలుపడం దశబ్దాల సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం కింద ముఖ్యమంత్రి గారు 6000 కోట్లు మంజూరు చెయ్యడం కాంగ్రెస్ ప్రజ దక్షతకు నిదర్శనం అని బోథ్ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు ఒక్కో నియోజకవర్గానికి 4 నుండి 5 వేల లబ్దిదారులకు అందించడం పై బోథ్ నియోజకవర్గంలో సంబరాలు చేస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఆడే గజేందర్ మాట్లాడుతూ బీసీ బిల్లు దేశానికే మార్గదర్శకం స్థానిక సంస్థల్లో, విద్యా, ఉపాధి అవకాశాల్లో బలహీనవర్గాలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని గొప్ప విప్లవాత్మక బిల్లు ఆమోదం పొందిందని రాహుల్ గాంధీ చెప్పిన విధంగా ఎవరెంతో వారికంత అనే విధంగా ముందుకు పోతున్నా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా విద్య ఉద్యోగపరంగా రిజర్వేషన్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది తెలిపారు బీసీల్లోని పలు కులాలు నేటికి కూడా చట్ట సభల్లో రాలేని పరిస్థితి ఉంది చేతులు ఎత్తి మొక్కుతున్నా కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలి అని అన్నరు ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ మాజీ ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం పోత రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



గరిడేపల్లి మార్చి 19 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో పొలంలో విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటకం గోపయ్య పొలంలో విద్యుత్ లైన్ తెగి కింద పడడంతో పొలం పనుల కోసం వెళ్లిన నేలపట్ల సైదులు(30) విద్యుత్ షాక్ కు గురై అక్కడే మృతి చెందాడు. మృతుడి తమ్ముడు నేలపట్ల గురుమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెరిగిన మెనూ చార్జీ 74 పైసలు, చెల్లించాలి

**- బొమ్మెన సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19 (నిజం చెప్పుతాం)మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెరిగిన మెనూ చార్జీ 74 పైసలు, చెల్లించాలి 10 వ తరగతి విద్యార్థులకు పెడుతున్న స్నాక్స్ ఒక్కో విద్యార్థికి యూనిట్ ఖర్చు రూ 20 చెల్లించాలి- గత 8 నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలు, బిల్లులు విడుదల చేయాలి అసెంబ్లీ సందర్భంగా 10 వేల రూపాయల జీతాన్ని ప్రకటించాలి బొమ్మెన సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈరోజు కలెక్టర్ ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవోకి, డీఈవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బొమ్మెన సురేష్ సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మెనూ చార్జీలు 74 పైసలు డిసెంబరు నెల నుండీ చెల్లించాల్సిందిపోయి ఇంతవరకు చెల్లించకపోవడం కేవలం ప్రభుత్వ అధికారులు నిర్లక్షమేనని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎం ఈ ఓ లు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల కార్మికులకు చెల్లించాల్సిన బిల్లులు వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల క్షేమం కోరడం ఉత్తమాటేనని ఇలాగే కొనసాగితే తమ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టడం ఖాయమని ఎద్దేవచేశారు 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి పరీక్షలు జరుగుతున్న సందర్భంలో. ప్రభుత్వ, జెడ్పి మరియు మోడల్ స్కూల్స్లో సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి గాను ఒక్కో విద్యార్థికి యూనిట్ ఖర్చు రోజుకు రూ.15 /- గా నిర్ణయించడం వలన నిర్వహణలో భాగంగా కార్మికులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు కాబట్టి కనీసం ఒక్కో విద్యార్థికి 20 రూపాయల యూనిట్ బడ్జెట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి పెండింగ్లో ఉన్న కోడి గ్రుడ్ల బిల్లులు బకాయి వేతనాలు వెంటనే చెల్లింపులు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధ, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి, నాయకులు రాజేశ్వర్, మంజుల,పద్మ, గోదావరి మాయవ్వ, సరస్వతి,లక్ష్మీబాయి హంస పాల్గొన్నారు.



# మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్న కలెక్టర్

హుజూర్ నగర్ మార్చి 19 నిజం చెపుతాం న్యూస్ మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ని మీ కుటుంబ సమేతంగా దర్శించుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్. బుధవారం మట్టపల్లిలోని లక్ష్మీ నరసింహ స్వామిని మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ తేజస్ కుటుంబ సభ్యులతో దర్శనానికి రాగా దేవాలయ చైర్మన్ ఈవోలు జిల్లా కలెక్టర్ని వారి కుటుంబ సభ్యులను స్వాగతం పలికారు. లక్ష్మీ నరసింహ స్వామి వారిని కలెక్టర్ కుటుంబ సమేతంగా తేజస్ దర్శించుకున్నారు. అనంతరం వేదమంత్రాలతో దేవాలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, శేష వస్త్రాలు ఇచ్చి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ పూజారులు ఫణి భూషణచార్యులు, పద్మనాభచార్యులు దేవాలయం యొక్క విశిష్టత, చరిత్రను ఇక్కడ జరిగే పండుగలను, పూజలను, దేవాలయం యొక్క విశిష్టతను, కలెక్టర్ కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డున శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చాలా బాగుందని ఆహ్లాద వాతావరణంలో కుటుంబ సమేతంగా తల్లిదండ్రులతో కలిసి దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విజయ్ కుమార్, మట్టపల్లి రావు ,ఆర్డీవో శ్రీనివాసులు, సిఐ చరమందరాజు, ఆలయ ఈవో నవీన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# ఎ.ఐ.వై ఎఫ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని జయప్రదం చేయండి...

**- ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు శ్రీను**
**- యువతకు పిలుపునిచ్చారు.**

నేరేడుచర్ల మార్చి,19 (నిజం చెపుతాం న్యూస్ ): మార్చి 23న జిల్లా వ్యాపితంగా స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 94వ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు శ్రీను యుతకు పిలుపునిచ్చారు బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలోని చేసిన పత్రికా ప్రకటనలో. భారతదేశ దాస్య శృంఖలాలను తెంచేందుకు నూనూగు మీసాల నవ యవ్వనములో ఉరికొయ్యను ముద్దాడి దేశ స్వాతంత్ర కాంక్షను యువతలో రగిలించిన భారతదేశ స్వాతంత్ర స్ఫూర్తి ప్రదాతలు సర్దార్ భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవ్ లు అని, ఆ మహనీయుల త్యాగనిరతి అనన్యమైనదని, నేటి తరం యువత భగత్ సింగ్ ఆశయాల ముందుకు తీసుకువెళ్లాలని, ఎందరో త్యాగధనుల అసమాన త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్రం నేడు కార్పొరేట్ శక్తులకు ధారాధత్తం చేస్తున్నారని, దేశ సంపదనంతా విదేశీ శక్తులకు తరలిస్తున్నారని అమాయక ప్రజల దృష్టిని మరల్చేందుకు కులం పేరుతో మతం పేరుతో మాయలు సృష్టిస్తున్నారని ఈ విషయాలను ప్రజలకు తెలియజేసి వాళ్లని చైతన్య పరచాల్సిన బాధ్యత నేటి తర%శీ% యువతపై ఉన్నదని, దేశానికి భగత్ సింగ్ చేసిన నిస్వార్థ సేవలను యువత గుర్తించాలని, తద్వారా భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడిస్తే సామాజిక స్పృహ అలవర్చుకోవచ్చని ఆయన అన్నారు.అంతేకాకుండా ఈనెల 23వ తేదీన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతి కార్యక్రమాలను, అన్ని మండల సెంటర్లలో నిర్వహించాలని, అదే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని యువత కు ఆయన పిలుపునిచ్చారు.



# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం...

**- తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శనీయం.**
**- అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల ఉపేందర్.**

పాలకవీడు మార్చి 19/ నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమని ఎంపీటీసీల ఫోరమ్ మాజీ జిల్లా కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మీసాల ఉ పేందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ ఉపసంఘం చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సకాలంలో శమీమ్ అక్తర్ తో నివేదిక పూర్తి చేయించి, ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా ప్రభుత్వానికి అందించేలా కృషి చేశారని,అసెంబ్లీలో బిల్లు ఆమోదం చేయించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి,మంత్రుల పట్టుదల గొప్పదని, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంలో కీలకంగా వ్యవహరించిన రేవంత్ రెడ్డికి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇతర మంత్రులు అన్ని రాజకీయ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చాలా గొప్పదని మా దళిత జాతికి మొదటి నుండి నిలిచారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లుగా దళిత జాతి ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో దళితులు పోరాటం చేశారని ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశారని గుర్తుచేశారు. దశాబ్దాలుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని,బిల్లు ఆమోదం తో దళితుల చిరకాల వాంఛ నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు .ఈ బిల్లుతో దళితులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో హామీ ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా దళితుల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.



# ఘనంగా మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి...

గరిడేపల్లి మార్చి 19 (నిజం చెపుతాం)తెలంగాణ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి అబిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. బుధవారం రోజు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ కామ్రేడ్ స్వరాజ్యం భూమి కోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం తుది వరకు పోరాడిన వ్యక్తి స్వరాజ్యమని యాకూబ్ అన్నారు. కామ్రేడ్ స్వరాజ్యం ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ ఎర్రజెండా ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని ఆశించి ఒకపక్క తుపాకి ఓపక్క ఎర్ర జెండా పట్టుకుని దళాలను ఏర్పాటు చేసి విరోచితమైన పోరాటాన్ని చేసి తన కుటుంబాన్ని పార్టీకి అంకితం చేసిన మహా యోధురాలు కామ్రేడ్ స్వరాజ్యం అని యాకూబ్ అన్నారు అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగవెల్లి రాంబాబు సైదులు జీలకర్ర పెంటయ్య రేవూరి కోటయ్య నాగవెల్లి పుల్లమ్మ చిలక సైదమ్మ చిలక బంగారమ్మ కనకయ్య పందిరి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి...



పాలకవీడు మార్చి 19 /నిజం చెపుతాం న్యూస్:పాలకవీడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భూస్వాములను దొరలను గడగడలాడించిన వీర వనితతెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములను దొరలను గడగడలాడించిన వీర వనిత మల్లు స్వరాజ్యమని ఆయన కొనియాడారు భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ ప్రజల పక్షాన సాయుధ పోరాటంలో అన్న భీమిరెడ్డి నరసింహారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ తను చిన్నతనంలోనే తుపాకీ పట్టి భూస్వామ్య దొరల గుండెల్లో నిదురించిన వీరనారి స్వరాజ్యం అని ఆయన కొనియాడారు సాయిధ పోరాటంలోనే కాక 60 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలు ఉంటూ ఎమ్మెల్యేగా పనిచేసిన సందర్భంలో కానీ ఇతర సందర్భంలో గాని నిరంతరం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పేద ప్రజలను మహిళలను ఏకం చేసి ప్రజా సమస్యల కోసం పనిచేసిన యోధురాలని ఆయన కొనియాడారు ఆమె ఆశయ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మండల నాయకులు నన్నే పంగ రమేష్ పలంగి కృష్ణ పొదిలి సైదులు మహిళా నాయకురాలు కందగట్ల భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్ బియ్యం పట్టివేత...



**- ఎస్.ఐ.రవీందర్ నాయక్ .**

సూర్యాపేట నేరేడుచర్ల మార్చి, 19(నిజం చెపుతాం న్యూస్):సూర్యాపేట జిల్లాఎస్పీ ఆదేశముల మేరకు, నేరేడుచెర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామం నందు పి.డి.ఎస్.బియ్యం అక్రమముగా రవాణా జరుగుతుండగా ఎస్ఐ ఏ. రవీందర్ పోలీస్ సిబ్బందితో కలసి బక్కయ్యగూడెం గ్రామ శివారులో (30) బస్తాల నందు ఉన్న సుమారు (15) క్వింటాళ్ళ %ూణూ% బియ్యాన్ని, %ూ 08ణూ ౧=% 5888 నెంబర్ గల అశోక్ లేయలాండ్ ట్రాలి వాహనాన్ని బుధవారం ది.19-03-2025 రోజున ఉదయం పట్టు బడి చేసి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టనైనది. ఇట్టి పి.డి.ఎస్. బియ్యాన్ని అక్రమముగా తరలిస్తున్న పిండిపోలు పర్వతాలు, నవార శ్రీను తండ్రి పుల్లయ్య, నివాసం నాగులపాటి అన్నారం గ్రామం పెన్ పహాడ్ మండలము ప్రస్తుత నివాసం తాళ్ళగడ్డ, మిర్యాలగూడ టౌన్, నల్గొండ జిల్లా పాలకీర్తి రమణ భర్త శ్రీను, నివాసం కంభం పాడు గ్రామం, మేడారం మండలము, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుత నివాసం తాళ్ళగడ్డ, మిర్యాలగూడ టౌన్, నల్గొండ జిల్లా ఇద్దరినీ పట్టుబడి చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ కి పంపనైనది. దాచేపల్లి కి చెందిన ఇద్దరు నేరస్తులు లింగయ్య, అశోక్ లు పరారీలో ఉన్నారు అని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# లక్ష్మీపురంలో ఉచిత పశు వైద్య శిబిరం





కోదాడ, మార్చి 19 (నిజం చెపుతాం)తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు పశు సంవర్ధక శాఖ వారి సౌజన్యంతో బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురం గ్రామం నందు ఏర్పాటు చేసినటువంటి ఉచిత పశు వైద్య శిబిరాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేపూరి సుధీర్ తిరుపతమ్మ, వైస్ చైర్మన్ ఎస్ కె. బషీర్ లు పాల్గొని ప్రారంభించి ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. వ్యవసాయ పశు పోషక రైతుల యొక్క పశువుల ఆహారాలు సంబంధించిన క్యాల్షియపు బలమైన మందులను పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించి వ్యాక్సిన్ వంటి టీకాలు టీకాలు వేయించుకోవాలని. రాష్ట్ర ప్రభుత్వం పాడి పశు అభివృద్ధి చేయుట కొరకు కేటాయించిన బడ్జెట్ ను నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పశు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి వారికి ఉచిత మందుల పంపిణీ చేయడం జరుగుతుందని ఈ శిబిరాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి.రాహుల్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు రాపాని శ్రీను, వెంకట్ రెడ్డి, రంజిత్, మరియు వెటర్నరీ ఏ డి. డాక్టర్. పెంటయ్య, డాక్టర్లు మధు, సురేందర్, వీరారెడ్డి, సూపర్డెంట్ చిరంజీవి తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

**- మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి.**
**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పాలాభిషేకం.**

నేరేడుచర్లమార్చి,19 నిజం చెపుతాం న్యూస్:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల సరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాదా ఉత్తంకుమార్ రెడ్డి కృషితో అసెంబ్లీలో మాదిగలకు చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ బిల్లును నుమంగళవారంఅసెంబ్లీలోఆమోదించినసందర్భంగా నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిచిత్రపటాలకు పాలాభిషేకకార్యక్రమంనిర్వహించారు ఈకార్యక్రమంలోనేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి,మాజీమున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ జెడ్పిటిసి రాపోలునరసయ్య పాలాభిషేకంకార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనణతం చిన్నవెంకటరెడ్డి మాట్లాడుతూ. సుప్రీంకోర్టు తీర్పుప్రకారంభారతదేశంలో ముందుగా తెలంగాణ రాష్ట్రం.ఎస్సీవర్గీకరణను అమలు పరచి అసెంబ్లీలో తీర్మానించిందని ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది నేడు ఎస్సీ వర్గీకరణ చేసిందని ఆయన అన్నారు. మాదిగల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో వర్గీకరణకు ఆమోదముద్ర వేసిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెదపంగా అజయ్ , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కే , దిర్శించర్ల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట సైదులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ



శీను , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంతియాజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజమూరు శ్రీకాంత్ శ్రీను , వెంకన్న , ఉదయ్ , ఏడుకొండలు , గంట సైదులు , చింతలచెరువు సైదులు , ధర్మం వినోద్ , తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇల్లులకు శంకుస్థాపన...

**- ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి.**

నేరేడుచర్ల మర్చి,19నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల పైలట్ గ్రామపంచాయతీగా ప్రభుత్వ ఎంపిక చేయడం జరిగినది. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో దిర్శించర్ల గ్రామంను భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లుల పైలెట్ గ్రామం ఎంపిక చేయడం జరిగినది. నేరేడుచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ దిర్శించర్ల గ్రామం అభివృద్ధి పథంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లులు అందించాలని దిర్శించర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు 368 గృహాలను మంజూరు చేయడం జరిగినది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్క పేద లబ్ధిదారునికి ఇల్లు మంజూరు చేసి ప్రతి ఒక్క పేదవాడు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలాగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడికి ఐదు లక్షల రూపాయలు, ప్రభుత్వం శాంక్షన్ చేయడం జరిగిందని తెలిపారు బుధవారం రోజున ఎం.పీ.డీ.వో సోమ సుందర్ రెడ్డి 25 ఇందిరమ్మ గృహాల నిర్మాణం కొరకు బుధవారం రోజు ముగ్గు పోయడం జరిగినది వెంటనే ఇందిరమ్మగృహాలునిర్మాణంవనులు శరవేగంగాకొనసాగించాలని ముగ్గు పోసి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగినది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోదాల వెంకట సైదులు, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ నరసింహారావు, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ పడిగపాటి సైదిరెడ్డి, ఐ ఎన్ టి సి మండల అధ్యక్షుడు నన్నెపంగా శీను, కుర్రి శ్రీను,,



బుర్రి నరసింహ, జయమ్మ, పెద్ద లచ్చయ్య, సైదులు, ఎంపీవో నాయక్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నేరేడుచర్ల మార్చి 19 (నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ పట్టణకమిటీ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య అధ్యక్షతన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాట్లాడుతూ ఈ సుదీర్ఘమైన పోరాటానికి మద్దతు ఇచ్చి అండదండగా నిలిచిన అన్ని రాజకీయ పక్షాలకు అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు పత్రిక ప్రతినిధులకు అన్ని వాణిజ్య వ్యాపార విద్యాసంస్థల అధిపతులకు ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి మద్దతుగా వచ్చిన సిపిఐ పార్టీ జిల్లా కమిటీ నాయకులు ధనుంజయ నాయుడు,.టిడిపి మండలాధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య ఎక్స్ జెడ్పిటిసి మొట్టమొదటి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాపోలు నరసయ్య,కల్లూరు గ్రామం మాజీ సర్పంచ్ నాగరాజు, మండల అధ్యక్షులు ఎడవల్లి అరుణ్, జిల్లా కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య టౌన్ ఉపాధ్యక్షులు ఇంజమూరి వెంకన్న టౌన్ ప్రధాన కార్యదర్శి ఇంజామూరి శ్రీకాంత్ మాదిగ డప్పు కళామండలి మండల అధ్యక్షుడు దోరేపల్లి వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ సీనియర్



నాయకులు ఇంజమూరి రామ నరసయ్య, ఎల్లయ్య, లింగమూరి శేఖర్, రాజేష్,వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ శాఖ అధ్యక్షులు దర్శించర్ల గ్రామ శాఖ అధ్యక్షులు మిడతపెల్లి శ్రీను సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు పాల్వాయి ఉదయ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు పల్లె



సల్మాన్ రాజు, మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి ఉపేందర్, నందిపాటి పరమయ, గజగంటి ప్రకాష్, ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను, మచ్చ శ్రీను, యువసేన నాయకులు ఇంజమూరి సాయి, పెద్దపంగా అజయ్, దోరేపల్లి వెంకన్న, బరిగల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందు ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చత్రపతి, శంభోజి జీవిత చరిత్ర

**- చావా సినిమా విద్యార్థులకు ఉచిత ప్రదర్శనగా .**

నేరేడుచర్ల మార్చి,19 /నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చత్రపతి, శంభాజీ,జీవిత చరిత్రకు మన భారతదేశ చరిత్రకు సంబంధించిన సినిమా కావటం వల్ల చావా మూవీని వెంకట్రామ థియేటర్లో మంగళవారం అన్ని స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శింప చేయటం జరిగిందిఈ సందర్భంగా హిందు ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ చావా సినిమాను ప్రదర్శింపజేయడంలో వీక్షింపజేయడంలో సహకరించిన అన్ని ప్రైవేటు, ప్రభుత్వ స్కూల్యాజమాన్యాలకు, ప్రిన్సిపాల్స్, టీచర్స్ కు , విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, మన నేరేడుచర్ల వెంకట్రామ



థియేటర్ యాజమాన్యంకి ,సిబ్బందికి, రక్షణశాఖ వారికి , మీడియా బంధువులకి ధన్యవాదాలు.ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా మొదటి నుంచి ప్రోత్సాహం అందించిన రాచకొండ



శ్రీనువాస్, కొణతం నాగిరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు , తాళ్ళ నరేందర్ రెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

# ఏబీసీ వర్గీకరణ బిసి కుల గణన చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం

**- తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**

తుంగతుర్తి మార్చి 19 నిజం చెపుతాంముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బిసి కులగలను చట్టబద్ధత ఏబిసి వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామేలునిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక శాసనసభ్యులు మందుల సామ్యూల్ నిండు అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలోనే మాదిగ జాతి అవునత్యాన్ని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడైతే ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు దిశా నిర్దేశం చేసిన వెంటనే మొట్టమొదటిసారిగా ఏ రాష్ట్రంలో లేకుండా తెలంగాణ రాష్ట్రంలోనే ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మద్దతు ప్రకటించి .ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఎస్సీ వర్గం వర్గీకరణ విషయంలో ప్రత్యేకమైనటువంటి కమిషన్ ఏర్పాటు చేసి దానికి మంత్రులైనటువంటదామోదర రాయలసీమ ఉత్తంకుమార్ రెడ్డి దుదిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ మరియు ధనసరి అనసూయ కమిటీ ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలు దిశగా ప్రయత్నం చేయడం జరిగింది దానిలో ఎస్సీ వర్గీకరణను గతంలో మూడు గ్రూపులుగా విభజించడం జరిగింది. నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో బీసీ కుల గణనతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో అన్ని పార్టీలలో ఏకఅభిప్రాయాన్ని తీసుకురావడం జరిగిందిఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ స్థానిక శాసనసభ్యులు నిండు అసెంబ్లీలో మాదిగలు మాదిగ ఉపకులాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధార అభిమానాలు వీరి యొక్క విద్య. వైద్య.ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వము ఎల్లవేళలా సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని తెలియజేశారు. స్థానిక శాసనసభ్యులు తుంగతుర్తి యొక్క అభివృద్ధి కోసం మునిపెన్నడు లేనివిధంగాఏ శాసనసభ్యుడు కూడా అసెంబ్లీలో గళం ఎత్తి మాట్లాడింది లేదు .నిధులు తీసుకొచ్చింది లేదు. మందుల సమేల్ గారు ఒక సంవత్సర కాలంలోనే ఈ ప్రాంతాన్ని 1400 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది. అదే కాకుండా శాసనసభ సమావేశాలు ఎప్పుడూ నిర్వహించిన ఈ ప్రాంత సమస్యలను ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గ బృందానికి తెలియజేస్తూ నిధుల విషయంలో వాళ్లను



ఒప్పించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది దీనికిగాను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. మునుముందు శాసనసభ్యులు సంసారం చేసుకోవాలి సామెల్ ఆయురారోగ్యాలు ఉండి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచాలని దేవుడు వారికి చేదోడువాదోడుగా ఉండాలని ఉంచవలసిందిగా కోరుచున్నాము.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత...



శేరిలింగంపల్లి, మార్చ్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : –శేరిలింగంపల్లి నియోజకవర్గంగచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి పరీక్షల సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే విద్యార్థులకు కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లో ఎగ్జామ్ పాడ్, పెన్, పెన్సిల్, జియోమెట్రీ బాక్స్, స్కేల్ లను గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, దాతలకు మంచిపేరు తెచ్చుకోవాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, ఏ. ఎస్ ఐ ఎండీ రహీం, గాలి నరహరి, రాం భూపాల్ రెడ్డ్, సయ్యద్ అహ్మద్, జ్యోత్స్న, వీణమ్మ, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ డివిజన్‌లో మంచినీటి సరఫరా సమస్యపై జనసేన ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి...

శేరిలింగంపల్లి, మార్చ్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – నమస్తే శేర్లింగంపల్లి ప్రోగ్రాం లో భాగంగా 19వ రోజు చందానగర్ డివిజన్‌లో మంచినీటి సరఫరా సమస్యపై శేర్లింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి జనసైనికులు వీరమని తో కలిసి జలమండలి కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. చందానగర్ డివిజన్‌లోని బిక్షపతి నగర్ ప్రాంతంలో గత రెండేళ్లుగా నీటి పైప్‌లైన్ పగిలిపోయి, మంచినీరు మురికి కాలువలో కలుస్తూ వృథా అవుతోంది. స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ సమస్య మరింత దిగజారింది. ఈ సమస్యను 15 రోజుల క్రితం అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో, సమస్య పరిష్కరించాలనే డిమాండ్‌తో నేడు జలమండలి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం జలమండలి జీఎం నారాయణకి వినతిపత్రం అందజేశారు. జీఎం నారాయణ స్పందిస్తూ, "ఈ సమస్యను వారం రోజుల్లోగా పరిష్కరిస్తాం" అని హామీ ఇవ్వడంతో నిరసనను తాత్కాలికంగా విరమించారు. అదేవిధంగా, మంచినీ టిని వృధా చేసే వారి పై మరియు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు శేష వరపు నిరంజన్ కుమార్ చవిడిశెట్టి శ్రీనివాసరావు అడ్డాల ఏడుకొండలు అడ్డాల భూలోకరావు పంతాల శ్రీరంగ వెన్నెల సాయి కృష్ణారావు వేముల వీరభద్ర , వీర మహిళ నాగలక్ష్మి మరియు జన సైనికులు బిక్షపతి ఎంక్లేవ్ కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ

కేశంపేట మార్చి 19 (నిజం చెపుతాం)కేశంపేట మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం.మాదిగలందరూ కృష్ణ మాదిగ కి రునపడి ఉంటారు,సామాజిక ఉద్యమాల సూర్యుడు,ప్రజా నాయకుడు,మాదిగల ఆత్మగౌరవం సబ్బండ కులాల ఆరాధ్య దైవం మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాల అలుపెరుగని పోరాట ఫలితమే నేడు ఎస్సీ రిజర్వేషన్ బిల్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడే,వ్యవహరించే అనివార్య పరిస్థితులను తన అలుపెరుగని పోరాటం ద్వారా కల్పించి, మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిల్లు పెట్టే లాగా చేసి నేడు విజయవంతంగా బిల్లును సాకారం చేసుకోగలిగాం. ఈ వర్గీకరణ బిల్లు ఆమోదం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ విద్యావంతులకు ఎంతో మానసిక ధైర్యం కొండంత ఆశ జీవితాల పైన కలిగింది, నేడు తెలంగాణ రాష్ట్రంలోని విద్యావంతులు అంతా కూడా మందకృష్ణ మాదిగ జీవితకాలం రుణపడి ఉండాల్సినటువంటి పరిస్థితులు.మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ చేసిన సామాజిక పోరాటాలకు అన్ని రకాలుగా సహకరించిన సబ్బండ కులాల ప్రజాస్వామ్య వాదులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు,కార్యక్రమంలో..మండల ప్రధాన కార్యదర్శి చర్ర రమేష్,సీనియర్ నాయకులు గ్యార సురేష్, గంజాయి దశరథ,నాయకులు తర్ర మల్లేశ్,మురళీ,దోమ హరికుమార్,సిలువేరు మల్లయ్య,డోల రాజు, ఆర్ జంగయ్య,సునీల్,మహేష్,కందికంటి మహేందర్,మనీష్,తుడుం ప్రదీప్,తుడుం లడ్డు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, మార్చ్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ శాలువా కప్పి, కేక్ కట్ చేసి గణేష్ ముదిరాజ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ముందు ముందు మరెన్నో వేడుకలు జరుపుకొని జీవితంలో, రాజకీయాల్లో పైకి రావాలని రవికుమార్ యాదవ్ ఆకాంక్షించారు. మంచి భవిష్యత్ ఉన్న నాయకులు గణేష్ ముదిరాజ్ అని, సేవా, సామజిక రంగాల్లో ఎప్పుడు ముందుంటారని ఆయన సేవలను కొనియాడారు. అంగరంగ వైభవంగా జరిపిన ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, కొంచె శివరాజ్ ముదిరాజ్, నర్సింగ్ రావు, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

మాడ్గుల, మార్చి 19(నిజం చెపుతాం):మండల పరిధిలోని పూర్వపు అందుగుల,నేటి కుభ్య తండా గ్రామపంచాతిలోని శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి ప్రారంభమై ఈనెల 26 వరకు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్వర్లు హాజరవుతారని వారు తెలిపారు.అత్యంత పురాతనమైన,చరిత్ర కలిగిన శ్రీ రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవాల్లో పరిసర ప్రాంతాల ప్రజలు, నాయకులు, పాల్గొని స్వామివారి కృప పొందగలరని వారు తెలిపారు.



# దేశ అభివృద్ధి యే మోడీ లక్ష్యం పాలమూరు లో పల్లే పల్లె అభివృద్ధి అరుణమ్మా పంథం



**- జడ్చర్ల నియోజక వర్గం అభివృద్ధి ముచ్చర్ల.జనార్దన్ రెడ్డి సంకల్పం**

ఊర్కొండ న్యూస్ 19 నిజం చెబుదాంపాలమూరు ముద్దు బిడ్డ పెద ప్రజల గుండెల్లో జేజమ్మ గా పేరొందిన మన ఎంపీ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పంతో ఇవ్వల ఊరుకొండ మండలంలో 80 లక్షల నిధులు %ఎ.ఎ% రోడ్లు నిర్మించడం కోసం దగ్గర ఉండి ఈ ప్రాంతం అభివృద్ధి చేయాలనే తపన అనునిత్యం పాటు పడుతూ ఎక్కడ సమస్య ఉన్న నేను ఉన్న అంటూ అభయం ఇస్తూ మా అన్నా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఇవ్వల మన రాంరెడ్డి పల్లి గ్రామానికి అండర్ డ్రైనేజ్ పనుల కోసం 25 లక్షలు మంజూరు చేసి %ఎ.ఎ% రోడ్లకు 15.లక్షలు మంజూరు చేపించి గ్రామ అభివృద్ధి కి సహకరించిన జనార్దన్ రెడ్డి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు రాంరెడ్డి పల్లి లో %ఎ.ఎ% రోడ్లకు శంకుస్థాపన చేశారు వారితో పాటు పాలమూరు కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఎక్స్ ఎంపీటీసీ గోపాల్ గ్రామ పెద్దలు సుజ్జీవన్ రెడ్డి హరీష్ ఆంజనేయులు శేఖర్ రాములు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పర్శరములు బ్రహ్మా చారి శివ శంకర్ అశోక్ రెడ్డి వెంకటస్వామి శివ అనిల్ రవి చేంద్రయ్య కృష్ణయ్య గౌడ్ శివ నంద్ శంతయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# వాసవి హాస్పిటల్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించిన లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు...



గండిపేట్, మార్చి 19 (నిజం చెపుతాం): ఖైరతాబాద్ వాసవి హాస్పిటల్ నూతనంగా ఎన్నికైన కొత్త కమిటీ సభ్యులను లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం ఖైరతాబాద్ లక్డికాపూల్ వాసవి హాస్పిటల్ లోని ఇటీవలే నూతనంగా ఎన్నికైన కొత్త కమిటీ అధ్యక్షులు కొత్తూరు జయప్రకాష్ రామ్, ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, మేడం దయాకర్ సభ్యులను బుధవారం ఆర్యవైశ్య సంఘం లంగర్ హౌస్ అధ్యక్షులు విప్పు మాథూర్ గుప్తా, కార్యదర్శి రెడ్డి శెట్టి కృష్ణమూర్తి, మాజీ ప్రెసిడెంట్ కంచర్ల వెంకటేష్ గుప్తా, సభ్యులు సత్యనారాయణ, పార్షి లక్ష్మణ్, కార్తీక్, మనోజ్, అశోక్ సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మాతూర్ గుప్తా మాట్లాడుతూ హాస్పిటల్ ను అభివృద్ధి బాటలో నడిపించాలని, ఆస్పత్రిలోని రోగుల కోసం పలు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం...





గండిపేట్, మార్చి 19 (నిజం చెపుతాం): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ల ద్వారా 6000 కోట్ల రూపాయల నిధులను కేటాయించి యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం పెట్టడం గొప్ప విషయమని కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఉస్మాన్ అన్నారు. బుధవారం సాయంత్రం లంగర్ హౌస్, గుడిమల్కాపూర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు చంటిబాబు, సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని తెలిపారు. చంటిబాబు, సంతోష్ గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల చంద్రశేఖర రావు, శ్రీనివాస్, మహేష్, పరమానందం, పి. రాజు తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 25న నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**- మాడ్గుల ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిరుద్యోగ యువతకు అవగాహన..**

**- టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...**

మాడ్గుల మార్చి19(నిజం చెపుతాం):నిరుద్యోగ యువతీ యువకులు ఈ నేల 25 న కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాను మాడ్గుల మండలంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం మాడ్గుల మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువతీ యువకులకు జాబ్ మేళా సన్నాక సమావేశం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ జాబ్ మేళాలో 50 కి పైగా కంపెనీలతో 5000 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ అవకాశాన్ని మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాఘవేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.




# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు కనీస పని దినాలు 200 రోజులకు పెంచి, రోజువారీ జీతాన్ని 800 లకు పెంచాలి

**- షాద్నగర్ ఆర్డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత**

షాద్ నగర్ నిజం చెపుతాంమార్చ్ 19 షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని ఆసరా పెన్షన్లు ఇవ్వాలని మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు కనీస పని దినాలు 200 రోజులకు పెంచాలని పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ నిధులను విడుదల చేయాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలని రోజువారీ కనీస వేగనం 800 పెంచాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా పని ప్రదేశంలో ఉపాధి హామీ కార్మికులకు సేఫ్టీ పరికరాలు మెడికల్ కిట్టు మంచినీటి సౌకర్యం తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు నర్సింలు యాదయ్య కృష్ణయ్య చంద్రకళ లక్ష్మయ్య తులసి అంజలి లింగమ్మ బుడ్డమ్మ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్సీ ఫిజిక్స్ తో విద్య, ఉపాధి అవకాశాలపై సదస్సు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 19 (నిజం చెబుతాం )ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బిఎస్సీ ఫిజిక్స్ తో విద్య, ఉపాధి అవకాశాలపై సదస్సు విజయవంతంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా.వి.శ్రీనివాస రావు సమన్వయ కర్తగా వ్యవహరించగా, రిసోర్స్ పర్సన్ గా చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పెండెం నాగరాజు విచ్చేసారు. ముఖ్య అతిథి డా.పి.నాగరాజు మాట్లాడుతూ.. పిజి ఎంఎస్ సి ఫిజిక్స్, గేట్, ఐఐటీ జామ్, కేంద్రీయ, రాష్ట్ర విశ్వవిద్యాలయం లో విద్యావకాశాలు కలవని తెలిపారు. డి ఆర్ డి ఓ , ఎం జి ఆర్ ఐ సి ఎస్ ఐ ఆర్ ఎన్ ఎఫ్ సి ఎన్డిటి మొదలైన ప్రభుత్వరంగ , ప్రభుత్వేతర రంగ సంస్థలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు భౌతికశాస్త్రంతో కలవని విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది రిసోర్స్ పర్సన్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, డా.సి.హెచ్ సత్యనారాయణ, డా.ఎన్.రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, జె. విశ్వనాథ్ కుమార్, డా.ఎస్ యమున, డా.ఆర్ చంద్రసాగర్, జి.శ్రీదేవి, పి.వెంకటేశ్వర్లు, పి.ధనలక్ష్మి, మమత, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ డివిజన్ నూతన బిజెపి అధ్యక్షునికి శుభాకాంక్షలు,బిజెపి నాయకులు కార్యకర్తలు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 19 ( నిజం చెబుతాం ) ఉప్పల్ డివిజన్ అధ్యక్షునిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మార్నేని ఫణిందర్ ను ఉప్పల్ డివిజన్ లక్ష్మీ నగర్,సూర్య నగర్ కాలనీ బిజెపి నాయకులు సంక్షేమ సంఘం నాయకులు, ఉప్పల్ డివిజన్ బూత్ నెంబర్లు 322,323,324,325, గల బూతు అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా శాలువాలతో సన్మానం చేసి పూల బొకే లతో సత్కరించారు, అనంతరము స్వీట్లు పంచుకున్నారు, ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మేకల దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ సుపరిచితులైన ఆత్మీయుడు విద్యాధికుడు వితరణ శీలి ఉద్యమ నాయకుడు మార్నేని ఫణిందర్ కు ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన బిజెపి పార్టీ పెద్దలు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డికి, మహిళా మోర్చా అధ్యక్షులు శిల్పారెడ్డికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు, మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డికి ఉప్పల్ ప్రాంత బిజెపి సీనియర్ నాయకులు శామీర్పేట ధర్మారెడ్డికి బలవంత చారి కి పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ పదవికి వన్నె తెచ్చే విధంగా మార్గ నిర్దేశం చేసుకొని కార్యకర్తలను నాయకులను అందరినీ కలుపుకొని అందరినీ కలుపుకొని ముందుకు నడవాలని ఎలాంటి కార్యక్రమాలైనా నేను నా సైన్యం మీ వెంట ఉంటుందని మేకల దయాసాగర్ రెడ్డి హామీ ఇచ్చారు, ఉప్పల్ ప్రాంత బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని కలుపుకుపోయే గుణముతోటే తనకి ఈ అదృష్టం వచ్చిందని పార్టీలలో వర్గ భేదాలు లేకుండా పార్టీ ప్రతిష్టతను కాపాడాలని తను వెన్నంటే ఉంటానని మాట్లాడారు, బిజెపి యువ నాయకులు పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ నిబద్ధతగల నాయకుని క్రమశిక్షణ గల మనిషిని అధ్యక్ష పదవి ఇచ్చి నందుకు రాష్ట్ర నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాగే పార్టీకి ప్రజలకు సేవ చేస్తూ మీరు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఉప్పల్ ప్రాంత ప్రసిద్ధి అయిన సీతారాములోరి ని మనసారా వేడుకుంటూ నిరంతరము పార్టీ కోసం పని చేస్తామని ఫణిందర్ వెంబడే ఓ సైన్యంల ఉంటామని అన్నారు, అనంతరము ఉప్పల్ నూతన అధ్యక్ష పదవి చేపట్టిన మార్నిని ఫణిందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తలను కలుపుకొని పోతూ పార్టీ ఆశయాలను సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలియజేస్తానని ఉప్పల్ ప్రాంత ప్రజల కష్టసుఖాలలో పాల్గొంటూ ఇక్కడి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఉప్పల్ డివిజన్ ప్రాంతంలో పార్టీ పటిష్టత పరచడానికి ప్రతి ఒక్కరి సలహాలు తీసుకొని తూచా తప్పకుండా కాపాడుతానని పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీకి పదవికి నాయకులకు



కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా పార్టీ పెద్దలకు డివిజన్ ప్రతి కార్యకర్తకు నాయకులకు సీనియర్ నాయకులకు శుభాభివందనములు తెలియజేస్తున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో శామీర్పేట ధర్మారెడ్డి, మేకల దయాసాగర్ రెడ్డి, షామీర్పేట్ హనుమంత రెడ్డి, ఉప్పోజి బలవంత చారి,ఉప్పల్ డివిజన్ మాజీ కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, శ్రీధర్ గుప్తా, మేకల ఇంద్రసేనారెడ్డి బట్కూరి రాముగౌడ్ సూరెడ్డి చంద్రారెడ్డి కట్ట కృష్ణారెడ్డి, రెడ్డి స్వామి గౌడ్ శ్రీను గౌడ్ జ్యూస్ అనిల్, నితీష్ బాబు, తదితరులు పాల్గొన్నారు,

## టాక్స్ ల పేరుతో వేధించడం తగదు

**- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 19 ( నిజం చెపుతాం )నారాయణపేట పురపాలక సంఘంలో అధికారులు ట్యాక్స్ లు వసూలు పేరుతో ప్రజలను వ్యాపారులను వేధించడం సరికాదని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒకప్రకటన లో అధికారుల తీరును తప్పుపట్టారు.ప్రభుత్వం వత్తిడితో మున్సిపల్ అధికారులు వ్యాపారులు,ప్రజలతో ట్యాక్సీ లను ముక్కుపిండి వసూలు చేస్తున్నారనీ అన్నారు.ట్యాక్సీ వసూలుకు బిజెపి వ్యతిరేకం కాదని అన్నారు.కానీ అధికారుల తీరే సరిగ్గా లేదని అన్నారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ట్యాక్స్ చెల్లించడం లేదని దుకాణాలను సీజ్ చేయడం సమంజసం కాదని మండిపడ్డారు. అధికారులు ప్రజలను,వ్యాపారులను వేదిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# ఏకసభ్య కమీషన్ కాదు ఏకపక్ష కమీషన్...

**- పిల్లి సుధాకర్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ మాల మహానాడు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 19 (నిజం చెబుతాం)హైదరాబాద్ ఉప్పల్ రింగ్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల జెండాతో నిరసన తెలిపిన మాలమహానాడుమనువాదాన్ని మళ్ళీ తేవడానికే యస్సీ వర్గీకరణ బిల్లువర్గీకరణ ను మొదట బీజేపీ రాష్ట్రాలలో చేయాలని అడిగే దమ్ము లేదు గానీ తెలంగాణ లో చేశారుబిల్లును సవాల్ చేస్తూ కోర్ట్ ను ఆశ్రయిస్తాం ఎస్ సి వర్గీకరణ పేరుతో ఏర్పాటు చేసింది ఏకసభ్య కమీషన్ కాదు ఏకపక్ష కమీషన్మాదిగ, మాదిగ ఉపకులాల కు ఏకపక్షమైన రిపోర్టాశాస్త్రీయత లేని బిల్లు అది, శాస్త్రీయత ఉంటేకమీషన్ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదు?వర్గీకరణ చేయడం, మాలల్ని అణిచివేయడమే లక్ష్యంగా పాలకులు, పార్టీలు ఒకటయ్యాయి%ఎ%మాలల అస్థిత్వాన్ని దెబ్బతీయడం కోసమే ప్రభుత్వం, ప్రతిపక్షం, అన్ని పక్షాలు ఒకటయ్యాయి మాల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి తలొగ్గారుమాలమహానాడు ఉద్యమాన్ని నీరుగార్చిన పాలకులు మాలలు ప్రత్యక్ష ఉద్యమాలను చేపట్టాలి, న్యాయ పోరాటం, రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలిత్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం పిల్లి సుధాకర్ అన్నారు,ఈకార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్, రాష్ట్ర కార్యదర్శి రెడ్డిమళ్ళ కృష్ణ, నాయకులు శంకర్ బాబు,మహేష్, నరేష్, పడిగం ఆంజనేయులు, అల్లిబిల్లి మహేందర్ పడగం రామ్ నర్సయ్య, దేవుళ్ళ పురుషోత్తం, పొడిశెట్టి కృష్ణ, మంచిళ్ళ శ్రీనివాస్, కొంద్ర



రాములు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన సుధీర్ బాబు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 19 (నిజం చెబుతాం) రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ బుధవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతగా పని చేయాలి...

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి19 ( నిజం చెపుతాం)గ్రేవ్, నాన్ గ్రేవ్ నెలవారి నేర కేసుల పై సమీక్ష. నారాయణపేట జిల్లా పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజల భద్రతపై భరోసా కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు పెండింగ్ కేసులు లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితగతంగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల





పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు ఎస్సైలు లు, హెడ్ కానిస్టేబుల్ లకు కూడా ఇన్వెస్టిగేషన్ చేసేలా కేసులు అప్పగించాలని తెలిపారు. పోలీసు అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కోవాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం పిడిఎస్ బియ్యం రవాణా, లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ లింగయ్య, సిఐలు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, విజయ్, రమేష్, రాము, భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, కృష్ణం రాజు, సునిత, తది తరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ మెటీరియల్స్ పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 19 (నిజం చెబుతాం)హబ్సిగూడ డివిజన్లోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అండ్ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డితో రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ గరిక సుధాకర్, సందర్భంగా గరిక సుధాకర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి శ్రీలకు ఎస్సీలకు రిజర్వేషన్లను అమలు చేయడం సంతోషకరమని అలాగే నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలుపుతు నిరుద్యోగ యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు,

# కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు పెంచి పోషించిన ఆనకొండ వక్ఫ్ బోర్డు కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్మార్చి 19 (నిజం చెబుతాం)మేడ్చల్ నియోజకవర్గం బొడుప్పల్ లోని అంజయ్య ఎంక్లెవ్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజకీయాల్లో సెక్యులర్ పేరుతో ఓట్ల రాజకీయాల కొరకు పార్టీలు చేసిన అసమర్ధ పాలన వల్ల వక్ఫ్ బోర్డు లాంటి సంస్థలకు పాముకు కోరలు ఇచ్చిన విధంగా అపరిమిత అధికారులు ఇచ్చారు... ఆ వక్ఫ్ బోర్డు విషక్షణను మరచి నేడు సంవత్సరాలుగా స్వర్జీతంగా సంపాదించి సొంత ఇల్లు కొనుకున్న మధ్యతరగతి ప్రజల పాలిట శాపంగా మారింది.బోడుప్పల్ లో ఇప్పటికే పదుల కాలనీల ప్రజల ఇళ్ల స్థలాలను పదుల సంవత్సరాలుగా నిషేధిత జాబితాలో పెట్టిన ప్రభుత్వం మళ్ళీ కొత్తగా సర్వే నెంబర్ 52 లో గల ఇళ్ల స్థలాలను కూడా ఆ వక్ఫ్ బోర్డు స్థలాలుగా చెబుతుండడం దుర్మార్గం.మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా పనిచేసిన అసమర్డులు ఎన్నడూ ఈ అంశంపై నిజాయితీగా పనిచేసిన పాపాన పోలేదు.వక్ఫ్



బోర్డు ఆగడాలకు చెక్ పెట్టే బ్రహ్మాస్త్రం త్వరలోనే మోడీ సందించబోతున్నారు. అనేక సంవత్సరాలుగా బోడుప్పల్ వక్ఫ్ బోర్డుల ప్రజల గుండె ఘోషను ఇప్పటికే బిజెపి రాష్ట్ర అధ్యక్షుల నుండి స్థానిక నాయకుల వరకు అందరం అండగా ఉంటున్నాము.బిజెపి అండతో అంతిమంగా మూర పు వక్ఫ్ చట్టం కోరలు పీకి ప్రజల అంతిమ



విజయం సాధిస్తారు అని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోడుప్పల్ ఈస్ట్ వెస్ట్ అధ్యక్షులు నీరుడి రవి, ఎర్రుపుల మహేష్,మాజీ అధ్యక్షులు గోనే శ్రీనివాస్,కాలని అధ్యక్షులు నాగరాజు,కాలని సభ్యులు పాల్గొన్నారు.

# మాదిగల ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు

**- అసమానతల నిర్మూలనకే ఎస్సీ వర్గీకరణ**
**- ప్రతి గడపకు ఎస్సీవర్గీకరణ లక్ష్యం తీసుకెళ్లాలి**
**- సిద్దెల తిరుమలరావు మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తుందని,మాదిగల ఏళ్ళ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదం పొందిందని,మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దెల తిరుమల రావు బుధవారం ఓ ప్రకటనలో హర్షంవ్యక్తంచేశారు.అణిచివేతకు గురైన కులాల్లోని అసమానతలను రూపుమాపేందుకే ఎస్సీ వర్గీకరణ అని ఆయన అన్నారు.వర్గీకరణ అనేది ఏ కులానికో, వర్గానికో వ్యతిరేకం కాదన్నారు. ఇదే విషయాన్ని ప్రజలకు కార్యకర్తలు వివరించాలన్నారు. ప్రతి గడపకూ వర్గీకరణ ఫలాలను తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో వర్గీకరణ కోసం ఏళ్ల పాటు సాగిన పోరాటంలో కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచీ మద్దతుగా నిలిచిందని తిరుమల రావు గుర్తు చేశారు. 2006 నుంచి పెండిరగ్‌లో ఉన్న కేసులో, 2024 ఆగస్ట్ ఒకటిన తీర్పు వచ్చిందని, తీర్పు వచ్చిన గంట లోపలే వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ ప్రకటన చేశారని,ఆ వెంటనే కేబినెట్ సబ్ కమిటీ, ఆ తర్వాత వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను నియమించారన్నారు. మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో 12 శాతం రిజర్వేషన్ల కోసం సాగిన పోరాటంలో నేడు 9 శాతం వర్గీకరణ సాధించుకొని మాదిగ జేఏసి తన జాతి కోసం చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు. ఈ బిల్లుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని,వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మాదిగల రిజర్వేషన్ కోసం ఏళ్లుగా పోరాటాలు చేశామని, ఈ పోరాటంలో చాలా మంది అమరులు అయ్యారని అన్నారు. మాదిగ ఉపకులాల వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అమరులైన వారి కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని, అంతేగాక త్వరలో అమలు చేయబోయే రాజీవ్ యువ వికాసం పథకంలో కూడా అమరులైన వారి కుటుంబంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.మాదిగలలోని ప్రతి ఉప కులానికి న్యాయం చేసేలా వర్గీకరణ ఉందని తెలిపారు.మాదిగ సామాజిక వర్గాల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిన ఈ తరుణాన్ని ప్రతి మాదిగ జాతి బిడ్డ పండుగలా జరుపుకోవాలని సూచించారు.

# ఆమె మాటే - తుపాకి తుటా..



**- డి సీతాలక్ష్మి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు**
**- ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం 3 వ వర్ధంతి సభ**

భద్రాచలం 19 (నిజం చెపుతా%శీ% న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆమె ఉపన్యాసాలతో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి దొరల గుండెల్లో తూటాలను పేల్చిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి అన్నారు.బుధవారం స్థానిక చంద్ర భవనంలోఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదురాలు మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు నాదెళ్ల లీలావతి అధ్యక్షతనఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వరాజ్యం చిత్రపటానికి నాదెళ్ల లిలావతి పూల మాలా వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతా లక్ష్మి మాట్లాడుతు మల్లు స్వరాజ్యం సంపన్న కుటుంబంలో పుట్టి అతి చిన్న వయసులోనే 13 ఏల కే తుపాకి పట్టి నిజం ప్రభుత్వం కి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య చైతన్యవంతులను చేశారని అన్నారు. తుపాకి పట్టి గెరిల్లా పోరాట నిర్మించిన మల్లు స్వరాజ్యం నీ నిజాం సైన్యాలు యెదుర్కోలేక ఇంటిని సైతం తగలబెట్టారని అన్నారు.ఆ నాడు ఆమె ను పట్టిస్తే 10 వేల రూపాయిలు ఇస్తాము అని ప్రభుత్వం ప్రచురించింది గుర్తు చేశారు.స్వరాజ్యం రజాకర్ల పాలిట సింహా స్వప్నం అయ్యి నిలిచారని కొనియాడారు.ఆమె జానపద బాణీల్లో కవి కట్టి స్వయం గా ఆమె పాడి గ్రామంలోని ప్రజలను ఐక్యం చేసేదని తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ కు నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం పోటీచేసి 2 పర్యాయాలు సీపీఎం పార్టీ తరపున ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తి తో మహిళలందరూ ఐద్వా ఇచ్చే పిలుపులో, పోరాటలలో భాగస్వాములు అయినప్పుడే నిజమైన ఘన నివాలి అర్పించినట్టు అని సీత లక్ష్మి స్పష్టం చేశారు..ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవన జ్యోతి , వై పూర్ణిమా దేవి, గౌతమి యే జే, ఆఫీస్ భేరర్స్ సక్కుభాయి, జీ నాగలక్ష్మి, ఎమ్ సుబ్బలక్ష్మి , పట్టణ కమిటీ సభ్యులు కే సుసిల , గణపతమ్మ,సి యెచ్ దనమ్మ,డి నాగలక్ష్మి ,సౌదామిని ,సౌభాగ్యం తడితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఎండిన వరితో అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళన...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 19 (నిజం చెబుతాం)బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళనలో పాల్గొన్నా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి,ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు. రేవంత్ రెడ్డి పాపం రైతన్నలకు శాపం అంటూ నినాదాలు. రైతులు ఆత్మహత్య చేసుకుంటే అందాల పోటీలా అంటూ నినాదాలు.రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండుతున్నయంటే.. ముందుచూపు లేని ఈ సన్నాసి ప్రభుత్వం.. మూర పు ప్రభుత్వమే కారణం,లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్న దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే ఎండల వలన పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యమంత్రి చేతకాని మాటలు చెబుతున్నాడు.. దానికి ముమ్మాటికి కారణం రేవంత్ రెడ్డి చేతకానితనం తెలివిలేని తనం సాగునీటి నిర్వహణ ప్రాజెక్టుల నిర్వహణ చేయలేని, చేతకాలేని తనం వల్లనే పంటలు ఎండిపోతున్నాయి రైతుల పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వం తన బాధ్యత మర్చిపోయింది కాబట్టే పంటలు ఎండిపోతున్నాయి ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ. 25 వేల రూపాయల చొప్పున పంటల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాముఎండిన ప్రతి ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలిఈ మేరకు రైతన్నలకు నష్టపరిహారం ఇచ్చేందుకు ఈ బడ్జెట్ లోనే నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరఫున మేము డిమాండ్ చేస్తున్నాము,ఎండిపోయిన పంటల అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు రైతులకు అండగా భరోసాగా ఉండేందుకు ఆయా ప్రాంతాల్లో మా పార్టీ పర్యటిస్తుంది. అన్నీ ఉన్న అంగట్లో శని అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సోయిలేదు బాధ లేదు, 480 మందికి పైగా రైతన్నలు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు.కేసీఆర్ మీద కోపంతో మేడిగడ్డను ఎండబెట్టడం వలన రైతన్నలకు ఇబ్బంది అవుతున్నది. కాళేశ్వరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక దోపిడీ చేస్తుంది.. బ్రోకర్ల మాదిరి ప్రభుత్వమే ఇసుక వ్యాపారం చేస్తుంది . గోదావరి పరివాహక ప్రాంతంలో పూర్తిగా పంటలు ఎండుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడిగి నిలుచున్నది. సాధారణంగా అత్యధిక వర్షపాతం రాష్ట్రంలో నమోదు అయిన జలాలను వాడుకునే తెలివి ప్రభుత్వానికి లేదు.కృష్ణా జలాలను వాడుకొని కృష్ణ పరివాహక ప్రాంతంలో సమృద్ధిగా పంటలు పండించాము. గతంలో ఎండిన పంటలు ఎందుకు ఎండిపోతున్నాయి. తెలంగాణ పంటలను, రైతన్నలను ఎండబెడుతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం 22% కృష్ణా నీటిని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాడలేదు అందుకే పంటలు ఎండిపోతున్నాయి..రైతన్నలు తమ పంటలను మేకలు, గొర్లకు మేతగా వేసే పరిస్థితి ఉంది..దేవాదులకు పంపుల నిర్వాణ కోసం రూ. 6 కోట్ల రూపాయలు ఇవ్వకపోవడం వలన రూ. 600 కోట్లకు పైగా నష్టం జరిగింది. లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నది.. మా నాయకులు ఈ దున్నపోతు ప్రభుత్వాన్ని మొద్దునిద్ర లేపే దాకా దేవాదుల పంపులను పట్టించుకోలేదు. అందుకే అంటున్నాము ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు, కాలం తెచ్చిన కరువు కాదట్నుణం రేవంత్ రెడ్డి కేసీఆర్ పైన ఉన్న గుడ్డి ద్వేషంతో తెచ్చిన కరువు ఇది. అని అన్నారు

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక శిక్షణ...

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి19 ( నిజం చెపుతాం)ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాలు పంపిణీ. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలిమ్ కో) సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూభవిత సెంటర్ల లో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పించాలని అన్నారు. భవిత సెంటర్లలో వారానికి ఒకసారి ఫిజియోథెరపీ సేవలు అందిస్తారని దీనిని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించు కోవాలని కలెక్టర్తెలిపారు.దివ్యాంగవిద్యార్థులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని వారికి ప్రత్యేకమైనటువంటి నైపుణ్యాలు పుట్టుకతోనే వస్తాయని వారిలో గల సృజనాత్మకతను నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే వారు చాలా ప్రతిభావంతులుగా మారుతారని కలెక్టర్ చెప్పారు. అంగ వైకల్యం కలిగిన ఎంతోమంది వారి యొక్క వైకల్యాన్ని జయించి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఓపికతో సహనముతో పెంచి పెద్ద చేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వారికి వచ్చేటటువంటి ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందేలా తగు చర్యలు తీసుకొని వారిని సరిగ్గా పోషించాలని సూచించారు. గత ఆగస్టు 24న నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపులో నుండి 85 మంది విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలకు కొలతలు తీసుకుని కాలిపర్స్, వినికిడి యంత్రములు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సిపి చైర్స్, ఎంఆర్ కిట్స్ మరియు రొలేటర్స్ దివ్యాంగులకు లక్షల విలువైన ఉపకరణాలను బుధవారం జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని సీ ఎం ఓ రాజేందర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ భవితా సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎన్టైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నామని, భవిత సెంటర్లలో ఫిజియోథెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులకు భవిష్యత్తులో వారి జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి సంవత్సరం సమగ్ర శిక్ష మరియు అలింకో ఆధ్వర్యంలో అసెస్మెంట్ క్యాంపు నిర్వహించి విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైనటువంటి ఉచిత



సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ పంపిణి చేసిన ఉపకరణాలను సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులకు గల వైకల్యాలను జయించి వారి లోపల ఆత్మపైర్యాన్ని పెంపొందించి వారి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, విద్యా శాఖ అధికారి నాగార్జునరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, అలింకో సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిసిలకు 42%రిజర్వేషన్లు ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయం

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 19 ( నిజం చెపుతాం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి ల చిత్ర పటాలకు పాలభిషేకంబాణాసంచా కాల్చి, మితాయి లు పంచి ఘనంగా సంబురాలు.దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా తెలంగాణ లో బిసి లకు రాజకీయాల్లో,ఉద్యోగ అవకాశాల్లో 42% రిజర్వేషన్ లు కల్పిస్తూ రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చారిత్రాత్మక నిర్ణయామని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రలోని నర్సిరెడ్డి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డిల చిత్ర పటాలకు పాలభిషేకం నిర్వహించారు.అనంతరం టపాకాయలు కాల్చి, మితాయలు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా బిసికు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాస్త్రీయ పద్దతి లో కులగణన సర్వే చేసి ఆ సర్వే ఆధారంగా బిసిలకు





42%రిజర్వేషన్ లు కల్పించుటకు అన్ని పార్టీలను ఒప్పించి అసెంబ్లీ లో బిల్లును పెట్టడంతో ఆమోదం పొందిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రములో లేని విధంగా బిసి లకు 42%రిజర్వేషన్లు కల్పించడం సహసోపేత నిర్ణయమని,ఈ నిర్ణయంతో దేశంలోని అందరి చూపు తెలంగాణ వైపు చూస్తున్నదన్నారు. బిసి రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వంను ఒప్పించి బిల్లు ఆమోదం పొందెందుకు బిజెపి ఎంపీలు కృషి చేసి బిసి లపై ఉన్న తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవలన్నారు.బిసి లకు రిజర్వేషన్లు పెంచడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి లకు బిసి నాయకులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్.నాగరాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల. మధుసూదన్ రెడ్డి,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,లిఖి రఘు, మాజీ కౌన్సిలర్ మహేష్, రమేష్,ఆర్టీఏ బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్, వెంకు గౌడ్ ,మహిమూద్ ఖురేషి,యూసుఫ్ తాజ్, కుర్వమనోజ్,కార్తీక్, అనిల్, ఎరుకలి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ హార్షించదగ్గ విషయం

**- భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పట్టణ అధ్యక్షులు సురంపూడి రాంప్రసాద్**

భద్రాచలం మార్చి 19 (నిజం చెపుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ నేడు బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా రాహుల్ గాంధీ కి,మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి,మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి,పొంగులేటి నివాసరెడ్డి కి భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుపోదేం వీరయ్య కి,భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పట్టణ అధ్యక్షులు సురంపూడి రాంప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఇది రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని సాధించేందుకు పోరాటం చేస్తున్న అన్ని బీసీ సంఘాల సమిష్టి విజయమని బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్న వారందరికీ ఇది గర్వకారణం అని అన్నారు.ఈ బిల్లు ద్వారా స్థానిక సంస్థలు, విద్యా మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కలగనుండటం ఒక చారిత్రక ముందడుగు అని,ఇది దేశవ్యాప్తంగా బీసీ సామాజిక న్యాయ ఉద్యమానికి బలాన్ని చేకూర్చే మైలురాయిగా నిలుస్తుంది అని సూరంపూడి రాంప్రసాద్, అన్నారు.



# ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన

**- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



మార్చి 19 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేందుక బడ్జెట్ పాయింట్స్ ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్ రూపకల్పన అన్ని రంగాల శ్రేయస్సే పరమావధిగా బడ్జెట్ రూప కల్పన జరిగింది రైతన్నలు మహిళలకు లబ్ధి చేకూరే విధంగా బడ్జెట్ రూప కల్పన యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా బడ్జెట్ కేటాయింపులు రాజీవ్ యువ వికాసం పథకానికి బడ్జెట్ కేటాయింపులు హర్షించ దగిన విషయంరాష్ట్ర అభివృద్ధికి ఊతం కల్పించే విధంగా బడ్జెట్ రూపకల్పనబడ్జెట్లో సాగునీటికి మున్సిపల్ పట్టణాభివృద్ధి కి అధిక ప్రాధాన్యత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించాలని నిర్ణయించడం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది అనడానికి నిదర్శనం దావొస్ లో 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన తెలంగాణ పారిశ్రామిక రంగంలో మరింత ప్రోత్సాహానికి 3527 కోట్లు కేటాయించింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించకుండ కఠినమైన చర్యలు తీసుకుంది ఎస్సీ సంక్షేమానికి 40,234 కోట్లు ఎస్టీ సంక్షేమానికి 17169 కోట్లు వెనకబడిన తరగతుల శాఖకు 11405 కోట్లు,మైనార్టీ సంక్షేమానికి 3591 కోట్లు కేటాయించి బడుగు బలహీనవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది ఇప్పటికే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాది మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వం అని నిరూపించుకున్నాం ఇది ప్రజా ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం.

# జూలూరుపాడు ప్రెస్ క్లబ్ (సీనియర్స్) గ్రూపు ఆధ్వర్యంలో సంబరాలు



**- బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ**
**- సునీత విలియమ్స్ జీవితం స్ఫూర్తిదాయకం ఎస్సై రవి**

జూలూరుపాడు మార్చి 19 నిజం చెపుతాం న్యూస్ కొన్ని నెలలుగా ప్రపంచమంతా ఎదురుచూస్తున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్ పరిశోధన యాత్రను విజయవంతంగా ముగించుకొని తొమ్మిది నెలల తర్వాత భూమి మీదికి చేరుకున్న సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ జూలూరుపాడు ప్రెస్ క్లబ్ సీనియర్స్ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు స్థానిక అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా కాల్చి జయహో సునీత విలియమ్స్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై బాదావత్ రవి మాట్లాడుతూ ఒక్కరోజు ఇంట్లో నుండి బయటకు వెళ్లకపోతేనే విసుగు చెందుతుందని అలాంటి సమయంలో భూమి మీదికి చేరుతామా లేదో తెలియని స్థితిలో ఏకంగా తొమ్మిది నెలలు రోదసిలో గడపటం మామూలు విషయం కాదన్నారు సునీత విలియన్స్ జీవితం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు సైన్స్ పట్ల ఆసక్తి కల్పించేందుకు ఆమె రోదసి అనుభవాలను పాఠ్యాంశంగా విద్యార్థులకు అందిస్తే బాగుంటుందన్నారు సురక్షితంగా భూమి మీదికి చేరుకున్న వ్యోమగామి సునీత విలియం కు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సీనియర్స్ అధ్యక్షులు ఎస్ కే జానీ,ప్రధాన కార్యదర్శి చాపలమడుగు నరసింహారావు,ఉపాధ్యక్షులు తంబళ్ల పుల్లారావు,సహాయ కార్యదర్శి ఉసికెల రమేష్, కోశాధికారి షేక్ బుడన్ పాషా గౌరవ అధ్యక్షులు సబ్బతి శివమూర్తి,గౌరవ సలహాదారులు,పెండ్యాల విజయభాస్కర్,కొలిపాక చంద్రశేఖర్,నల్లగట్ల దిలీప్ కుమార్,కాశీమళ్ళ సురేష్, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దయానంద్ వెంకట్,కృష్ణ మల్కం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# లాజిక్ మిస్సయ్యారు

నిరంకుశత్వంలోంచి, విద్వేష రాజకీయాల్లోంచి ఏ కళలు, ఏ సృజనా మొలకెత్తవు. కళలు, సంస్కృతి, సాహిత్యం వంటివి మానవత్వానికి ప్రతీకలు. ఈ మానవత్వాన్ని దెబ్బతీసేది, వేరుపురుగులా తొలిచేది%ౌ% విద్వేష రాజకీయం. సృజనాత్మకత, కళాతృష్ణ మానవత్వ భావాల్లోనుంచి మాత్రమే వెల్లివిరుస్తాయి. .'నూరు పూవ్వులు వికసించనీ%ౌ% వేయి భావాలు సంఘర్షించనీ' అంటారు మావో. సృజన అనేది బహుముఖం. కళ సృజనాత్మకమైనది%ౌ% రాగద్వేషాలకు అతీతమైనది. శాస్త్ర పరిశోధనలు సైతం సృజనాత్మకత నుంచి, భావ స్వేచ్ఛ నుంచి పుట్టుకొస్తాయే తప్ప విద్వేషం నుంచి కాదన్నది జగమెరిగిన సత్యం. . ప్రపంచంలో ఏ భాషవారైనా, ఏ ప్రాంతం వారైనా ప్రేమాభిమానాలు చవిచూసేది మొట్టమొదట తల్లి నుంచే. మొదటి మాట నేర్చుకునేదీ తల్లిభాష నుంచే. 'ఏ దేశమేగినా ఎందు కాలిడినా/ పొగడరా నీ తల్లి భూమి భారతిని/ నిలుపరా నీ జాతి నిండు గౌరవము' అంటారు రాయప్రోలు. 'జల్దుకొని కళలెల్ల నేర్చుకు, దేశి సరుకులు నింపవోరు' అన్న గురజాడ ప్రబోధంలో కూడా మనకి ఏ హద్దులూ విధించలేదు. ఎవరి మాతృభాష వారు మాట్లాడాలి, ఎవరికి నచ్చిన భాష వారు నేర్చుకోవాలి. ఈ నేర్చుకోవడంలో, మాట్లాడటంలో వుండాల్సింది%ౌ% స్వేచ్ఛ, సమానత్వం, ప్ర1950ల నాటి ఫ్రెంచ్ సామ్రాజ్య పాలనకు వ్యతిరేకంగా జరిగిన అల్జీరియన్ తిరుగుబాటు యొక్క అసాధారణ పునఃసృష్టి 'ద బ్యాటిల్ ఆఫ్ అల్జీర్స్'. 1966లో వచ్చిన అల్జీర్స్ యుద్ధం అనే ఈ క్లాసిక్ చిత్రంలో ముస్లింల అణచివేత, తిరుగుబాటు వంటి అత్యంత ఉత్తేజభరితమైన సన్నివేశాలు అనేకం వుంటాయి. ఇలాంటి క్లాసిక్ చిత్రాలను ప్రపంచవ్యాప్తంగా ఆస్వాదించగలుగుతున్నాం కదా? రాక్ మ్యూజిక్ నుంచి హిందూస్తానీ, జానపద సంగీతం వరకూ అన్నిరకాల సంగీతాలకూ మైమరచిపోతుంటాం. మలయాళం, తమిళం,

# భద్రాద్రి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీ

**- బీజేపీ భద్రాద్రి జిల్లా నూతన అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

భద్రాచలం మార్చి 19 నిజం చెబుతాంన్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రికొత్తగూడెం జిల్లా:భారతీయ జనతా పార్టీ (బీజేపీ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిభద్రాచలం విచ్చేయగా,భద్రాచలంనియోజకవర్గంబీజేపీనాయకులు,కార్యకర్తలు, అభిమానులు స్థానిక బ్రిడ్జి సెంటర్ వద్ద పూలమాలలు, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు.సపరివార సమేతంగా భద్రాద్రి రామాలయమును దర్శించుకున్న తరువాత స్థానిక రెడ్డిసత్రంలో జరిగిన ప్రెస్–మీట్ లో ఆయన మాట్లాడుతూ.మన జిల్లాలో బీజేపీ పార్టీ జూనియర్, సీనియర్ నాయకులను, కార్యకర్తలను ఎలాంటి తారతమ్యం భేదాలు లేకుండా కలుపుకుంటూ పార్టీని బలపరుస్తూ,కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా అభివృద్ధి చేస్తాననిఆయన అన్నారు.మన జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కథ సమాప్తమయిందనిఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఉన్న ముగ్గురు మంత్రులు ఎలాంటి ప్రత్యేక విధులు, నిధులు జిల్లా కోసం తీసుకురాకపోగా,పాత పనులకు కమీషన్లు వసూలు చేస్తూ, అవినీతికి పరాకాష్టగా మిగిలారని, ఈ రెండు పార్టీలతో విసిగి నలిగిన జిల్లా ప్రజలు భారతీయ జనతా పార్టీని భవిష్యత్తు దిక్సూచిగా చూస్తున్నారని, దానికి ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలలో పెరిగిన ఓట్ల శాతం నిదర్శనమని అన్నారు.అలాగే బీజేపీ కేంద్ర ప్రభుత్వం కూడా జిల్లాలో రైల్వే లైన్ నిర్మాణానికి, భద్రాద్రి రామాలయానికి, గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇస్తున్న విషయం కూడా అందరికీ విదితమే అన్నారు.ఈ సందర్భంగా రానున్న ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున జిల్లాలో పోలింగ్ బూతు స్థాయిలో జెండాలు ఎగిరివేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, బీజేపీ సీనియర్ నాయకులు త్రినాథ రావు, ములిశెట్టి రామ్మోహన్ రావు, పసుమర్తి సతీష్,రఘురాం, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట్ల క్రాంతి కుమార్, బీజేపీ భద్రాచలం, చర్ల మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు,నూపా రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మహిళా మోర్చా నాయకులు ముక్కెర కోటేశ్వరి, పట్టణ కమిటీ నాయకులు చెల్లుబోయిన వెంకన్న, యువ మోర్చ నాయకులు ములిశెట్టి నిఖిల్,అన్నెం సాయి లక్ష్మణ్, అన్నం హరీష్ తదితరులు పాల్గొన్నారు.





# శివకుమారి రజక అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షురాలు, తండ్రి అంత్యక్రియలు

**- జిల్లాఅధ్యక్షులు ముదిగొండ రాంబాబు**
**- 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేత**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన అన్నపురెడ్డిపల్లి మండల రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షురాలు సాలికోల శివకుమారి తండ్రిగారైన కంబాల దాసు మరణించడం జరిగింది వారు అంత్యక్రియలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు మరియు జిల్లా కమిటీ సభ్యులు హాజరై అంత్యక్రియలకు 5000 ఆర్థిక సహాయం చేశారు అనంతరం ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ శివకుమారి తండ్రి కంబాల దాసు మరణం చాలా బాధాకర విషయమని వారి ఆత్మ శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రానున్న కాలంలో రజకులు అందరూ ఐక్యంగా ఉండాలని ఇటువంటి విషయాలు అందరూ సహాయ సహకారాలు అందించుకోవాలని రజక వృత్తిదారుల సంఘంగా ఎల్లవేళల జిల్లాలోని రజకుల్ని వారి సమస్యల పట్ల అంటిపెట్టుకొని పనిచేస్తుందని తెలియపరిచారు ఎవరు అధైర్య పడవద్దని సంఘం జిల్లాలో రజకులకి అందరికీ అండగా ఉ ంటుందని తెలియపరిచారు హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు సత్తెనపల్లి లక్ష్మీ సందీప్ డాక్టర్, ఉప్పునూరి నాగయ్య నంద్యాల వెంకటేశ్వర్లు,యాదగిరి,రామ తులసి, కంచర్ల



శ్రీనివాస్,నాగేశ్వరరావు,హరినాథ్ శ్రావణి,రమేష్ ఉలంగుల రాము, సీత, రాధా కృష్ణవేణి తదితరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్న రేవంత్ సర్కార్**
**- పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు**
**- మండల అధ్యక్షుడు పీరినకి నవీన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ కలను సహకారం చేస్తూ దేశంలో ఎక్కడ జరగని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దళిత బడుగు బలహీనవర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ నిలిచి రోజు ప్రత్యేకమైన కృతజ్ఞతలు రిజర్వేషన్లు కల్పించి బిల్లును చట్టసభల్లో ఆమోదంతో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపితమైందన్నారు కాంగ్రెస్ పార్టీయే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని మరోసారి రుజువయ్యిందన్నారు.సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర



మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మణుగూరు మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసి మిఠాయిలు తినిపించుకున్నారు ఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్, మణుగూరు మండల మహిళ అధ్యక్షురాలు సౌజన్య,



మండల ఎస్సి సెల్ నాయకులు కటుకూరి శ్రీను, పొడుతూరి రవి, నానాజీ, గద్దల ఆదిలక్ష్మి సినియర్ నాయకులు పాలమూరు రాజు,టీవీ సుబ్బా రెడ్డి, గాండ్ల సురేష్,తాటి బిక్షం ,పాల్వంచ రాములు,గోరంట్ల కనకయ్య,మధుకుమార్,చింతల కృష్ణ,పెనుగొండ సంబశివారావు,సీతయ్య, సాంబ, మహిళా నాయకురాలు శ్యామల,సుజాత, మాధురి, దేవి, కృష్ణవేణి,దినేష్ ముసలి శ్రీను,షబానా,నాగేశ్వరరావు, శ్రీను, కృష్ణ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ సర్కార్

**- బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుడు మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ ఎన్నికల సమయంలో 420 హామీలతో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెడుతూ మోసపూరితమైన మాటలతో ప్రజలచే ఓట్లు వేయించు కొని అధికారంలోకి రావడం జరిగింది. దాంట్లో భాగంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నన్ను గెలిపిస్తే పినపాక నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలను అమలు చేయడంలో ముందుంటా అని చిలుక పలుకులు పలికినారు. కానీ నేటి వరకు ఒక్క పథకంపై స్పష్టత లేక ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి పినపాక నియోజకవర్గంలో కాలం వెళ్లబుచ్చుతున్నారు ఇప్పటికైనా మీ కాంగ్రెస్ పార్టీ కైనా మీకైనా చిత్తశుద్ధి ఉంటే నేడు అసెంబ్లీలో నాడు కెసిఆర్ ప్రవేశపెట్టినటువంటి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష 116 రూపాయలకు అదనంగా పెళ్లయిన ఆడపడుచులకు తులం బంగారం ఇస్తామని నేటికీ అతి లేదు గతి లేదు తులం బంగారం సంగతి దేవుడెరుగు లక్ష రూపాయలే దిక్కు లేకుండా పోయింది కనీసం ఆడపిల్లకు జన్మనిస్తే 13000 మగ పిల్లగానికి జన్మనిస్తే 12 వేల రూపాయలు ఇవ్వాల్సిన మీరు మీ యొక్క నిర్లక్ష్య పరిపాలనకు నిరుపేద కుటుంబాలు బలవుతున్నాయి మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు ప్రతి మహిళకు 2,500 ఇస్తామని తెలియజేశారు అదేవిధంగా వృద్ధులకు 4000 రూపాయలుఇస్తామన్నారు. వికలాంగులకు 6000 చదువుకునే ఇంటర్ విద్యార్థులకు స్కూటీలు ఇస్తామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కోటిమంది మహిళా సోదరీమణులను కోటీశ్వరులను చేస్తామన్నారు దానిలో భాగంగా పినపాక నియోజకవర్గం లో ఎంతమంది మహిళ సోదరీమణులను కోటీశ్వరులు అవుతారు తెలపగలరు మీరు రైతుల పక్షాన నిలబడి రైతుబంధు ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు అందే విధంగా చర్చ చేయగలరు ఉచిత 200 యూనిట్ల గృహజ్యోతి పథకం నూటికి 20 మందికే వర్తిస్తుంది దీనిపైన చర్చ చేయగలరు దళితులకు దళిత బంధు పథకం ద్వారా 12 లక్షల రూపాయలు ఇచ్చి ఉపాధి ద్వారా ఆదుకుంటామని తెలియజేశారు ఉచిత బస్సు ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి వారికి 12 వేల రూపాయల భృతి ఇస్తామన్నారు ఇప్పటికీ ఆటో డ్రైవర్ల జీవితాలు ఆకాశంలో తేగిన గాలిపటంలా అయిందంటే మీ పుణ్యమే మీరు ఎన్నికలలో 420 హామీలు ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చినారు దాంట్లో భాగంగా పైన తెలుపబడినటువంటి కొన్ని పథకాలు మీ మాటగా పినపాక నియోజకవర్గం ప్రజల




తరపున అసెంబ్లీలో మాట్లాడి మీ యొక్క చిత్తశుద్ధి చాటుకోవాలని ప్రజలకు అందే విధంగా మీరు కృషి చేయాలని కోరుచున్నాను పినపాక నియోజకవర్గం ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ఇచ్చిన హామీల గురించి చర్చ చేసి నిరుపేద ప్రజలకు లబ్ది జరిగే విధంగా చూడాలని మిమ్మల్ని కోరుచున్నాను అంతేగాని కెసిఆర్ని కేటీఆర్ని బిఆర్ఎస్ పార్టీ ని తిట్టితే దిష్టిబొమ్మలు దహనం చేస్తే మీరు ఇచ్చిన హామీలు నెరవేరుతాయ ప్రజలు మీరిచ్చిన హామీలు మర్చిపోతారాని మీరు బ్రమ పడుతున్నారు మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బి ఆర్ ఎస్ పార్టీ నిరుపేద ప్రజల పక్షాన నిలబడి మిమ్మల్ని నిలదీస్తూ పోరాటం చేస్తూనే ఉంటుంది.